ఈనాడు
జగిత్యాల

బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

హరిత నృత్యం.. చిన్నారుల అభినయం



రాయికల్ మండలం రామాజీపేటలో మంగళవారం హరిత హారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అనంతశర్మ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం ప్రారంభించారు. హరితహారం గీతాలపై పాఠశాలల చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

వివరాలు 16లో

నిరంతర సాధనతో ప్రతిభకు పదును

3లో

మూడేళ్లు నిండక ముందే

- ధ్వంసమైన పల్లె రహదారులు
- నామమాత్రపు నాణ్యతతో గుంతలమయం
- ఇంకా కొనసాగుతున్న పనులు

ఉమ్మడి జిల్లాలో గ్రామీణ రహదారుల నిర్మాణం కింద (సీఆర్ఆర్)..

రహదారులు: 225
దూరం: 616.25 కి.మీ.
నిధులు: రూ.361.47

ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించాక ప్రభుత్వం తొలుత ప్రాధాన్యం ఇచ్చిన వాటిల్లో రహదారుల నిర్మాణం ఒకటి. దేశానికి పట్టుగొమ్మలైన పల్లెల్లోని రహదారులు.. పట్టణ రహదారులకు దీటుగా ఉండాలని.. పట్టణాలకు అనుసంధానించేలా రహదారులు ఉండాలని ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలోనే పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రహదారులు నిర్మాణం, మరమ్మతులకు పెద్దఎత్తున నిధులు కేటాయించారు. అంతా వరకు బాగానే ఉన్నా ఆ నిధులతో చేపట్టిన రహదారుల నాణ్యతను పరిశీలిస్తే మాత్రం ప్రభుత్వ లక్ష్యానికి ఎలా తూట్లు పొడిచారో అర్థమవుతుంది. మూడేళ్లు కాకముందే పలు రహదారులపై నామమాత్రంగా కూడా తారు కనిపించడం లేదంటే నాణ్యత ఎలా ఉందో 'మామూలు'గానే అర్థం చేసుకోవచ్చు..



పగుళ్ల బారిన పడి రెండు వైపులా కుంగిపోయిన ముస్తాబాద్ మండలం నామాపూర్-రాంరెడ్డిపల్లి మధ్య 3.50 కిలోమీటర్ల రహదారి ఇది. దీని నిర్మాణానికి రూ.1.89 కోట్లు కేటాయించారు. రెండున్నరేళ్లు కాకముందే ఇలా దెబ్బతింది..



నూతనంగా రహదారి నిర్మిస్తున్నప్పుడు, పునఃనిర్మిస్తున్నప్పుడు కల్వర్టు పూర్తి చేసి రోడ్డు నిర్మాణం చేపడతారు.. ఇక్కడ మాత్రం రహదారి పనులు పూర్తయినా ఇంకా కల్వర్టుల పనులు సాగుతూనే ఉన్నాయి. మల్లాపూర్ మండలం గుండంపల్లి-సాతారం మధ్యన 2.70 కిలోమీటర్ల ఈ బాటకు రూ.1.48 కోట్లు కేటాయించారు.

ఈనాడు, కరీంనగర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 616.25 కిలోమీటర్ల మేర 225 పల్లె రహదారుల నిర్మాణానికి గ్రామీణ రహదారుల నిర్మాణం (సీఆర్ఆర్) కింద రూ.361.47 కోట్లు కేటాయించింది. 2014 డిసెంబరు నెలాఖరులో ఈ పనులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వును వెలువరించారు. మరో నాలుగు నెలలయితే ఈ ఉత్తర్వు ఇచ్చి మూడేళ్లవుతుంది. కానీ ఇప్పటి వరకు ఈ రోడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. పలు మండలాల్లో ఇంకా పనులు కొనసాగుతూనే ఉన్నాయి.. వీటిలో కొన్ని పనులు ప్రారంభదశలో ఉంటే.. పూర్తయిన రోడ్లు అప్పుడే రూపురేఖలు కోల్పోయాయి. తారు లేచిపోయి.. గుంతలమయమయ్యాయి. పట్టుమని ఎక్కడా వంద మీటర్లు సాఫీగా ప్రయాణం చేయలేని దుస్థితి. రహదారికి సరిగా సైడ్‌బర్మ్స్ పోయకపోవడంతో రహదారి దిగితే పైకి ఎక్కలేని పరిస్థితి.. కాస్త భారీ వాహనాలు ప్రయాణించే మార్గాల్లో అయితే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. కంకర ఎక్కడికక్కడ లేచిపోయి వాహనాలు దెబ్బతింటున్నాయి. రాకపోకలు నరకప్రాయంగా మారాయి. సిమెంటు రహదారులు (సీసీ) రోడ్లు కలిసి ఉన్న చోట పనులు మరింత ఆలస్యం చేశారు.

కిలోమీటర్‌కు సగటున రూ.58 లక్షలపైనే...

సీఆర్ఆర్ కింద ఉమ్మడి జిల్లా పరిధిలో రహదారులు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు.. దూరాన్ని పరిశీలిస్తే కిలోమీటర్‌కు సగటున రూ.58 లక్షలపైచిలుకు వెచ్చించినట్లయింది. మొత్తంలో నిధులు వ్యయం చేసినప్పుడు రహదారులు నాణ్యంగా ఉండాలి.. ఒకే వరుసలో తారుతో నిర్మాణాలు చేపట్టే ఈ రహదారులు పటిష్టంగా ఉండాలి. కానీ పలు రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. మోకాళ్ల లోతు గుంతలతో అస్తవ్యస్తంగా మారాయి. కల్వర్టులు కట్టినా రహదారులతో సరిగా అనుసంధానించకపోవడంతో అక్కడ వాహనదారులు ఇబ్బంది పడడంతో పాటు వాహనాలు దెబ్బతింటున్నాయి. తారు పూర్తిగా లేచిపోవడంతో కంకర రోడ్లను తలపిస్తున్నాయి.. రహదారుల నిర్మాణం అనంతరం సైడ్ బర్మ్‌లు మంచిగా పోయకపోవడంతో వాహనాలు రహదారులు దిగితే ఎక్కలేని పరిస్థితి నెలకొంది.

ఆ నిబంధనే శాపం...

సీఆర్ఆర్ రోడ్ల నిర్మాణం ఆరంభంలో పంచాయతీరాజ్ శాఖ తెచ్చిన ఓ నిబంధన కొందరు గుత్తేదారులకు వరమైంది. సొంతంగా లేదా లీజుకు మిగతా 2లో..



కల్వర్టు నిర్మించి దిమ్మెలు నిర్మించకుండా సలాకలతోనే వదిలేసిన ఈ రహదారి మల్యాల మండలం పోతారం నుంచి రాజారం మధ్యలోనిది. 1.80 కిలోమీటర్ల ఈ దారి నిర్మాణానికి రూ.1.20 కోట్లు వెచ్చించారు. రహదారి నాణ్యత అంతంత మాత్రంగానే ఉంది.



ఓదెల మండలం శానగొండ నుంచి గొల్లపల్లి మీదుగా రూప్‌నారాయణ్‌పేట వరకు ఉన్న 2.20 కిలోమీటర్ల రహదారికి రూ.3.20 కోట్లు మంజూరు చేశారు. మూడేళ్లు కావస్తున్నా నేటికీ పనులు పూర్తికాలేదు. కంకర తొక్కించి వదిలేశారు. ఇంకా తారు వేయలేదు.



మండిపడుతున్న కలెక్టర్

మొక్కలు నాటకుంటే ఎలా!

జగిత్యాల, న్యూస్‌టుడే: హరితహారంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుండగా రహదారి భవనాల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ సంబంధిత ఈఈపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం పలు శాఖలతో హరితహారంపై సమీక్ష జరిపారు. జిల్లాలో రహదారి భవనాల శాఖ 75 వేల మొక్కలు నాటే లక్ష్యం కాగా 12 రహదారులపై నాటవచ్చని ప్రతిపాదించి ఒక్క మొక్క కూడా నాటక పోవడమేమిటని ప్రశ్నించారు. దీని విషయమై సంబంధిత ఈఈ కమలాకర్‌రావు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో అప్పటికప్పుడు జిల్లా అటవీ అధికారి రమేష్‌తో ఫోన్లో మాట్లాడి రహదారి భవనాలశాఖ అధికారుల తీరు సరిగ్గా లేదని ఆగ్రహం చెందారు. రాజారం నుంచి తాటిపల్లి వరకు రహదారికిరువైపులా మొక్కలు నాటాలని ఆదేశించారు. లక్ష్యం నెరవేర్చని అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మిగతా 2లో..



కొత్తపల్లి మండలం ఖాజీపూర్‌కు వెళ్లే రోడ్డులో రహదారికి కల్వర్టుకు మధ్య వరదతో ఇలా అంతరం ఏర్పడింది. కేవలం రెండు కిలోమీటర్ల ఈ రహదారి నిర్మాణానికి రూ.1.20 కోట్లు వెచ్చించారు. ఇక్కడ నాణ్యత ఎంతో ఈ చిత్రం చూసి తెలుసుకోవచ్చు.



ఎక్కడికక్కడ తారు లేచిపోయి.. కంకర బయటకు తేలిన ఈ రహదారి వీణవంక మండలం బౌతుపల్లి-ఎలువాక మధ్యలోనిది. 1.50 కిలోమీటర్ల దూరానికి రూ.98 లక్షలు వెచ్చించారు. ఈ చిత్రం చూస్తే చాలు దీని నిర్మాణ నాణ్యత తెలిసిపోతుంది..



పూర్తిగా దెబ్బతిన్న ఈ 2 కిలోమీటర్ల రహదారి సుల్తానాబాద్ మండలంలోని రైస్‌మిల్లు నుంచి సుద్దాల వరకు ఉంది.. రూ.1.20 కోట్లు వెచ్చించిన ఈ రహదారి పూర్తయి ఏడాదిన్నర కాకముందే ఇలా తయారైంది.

మూడేళ్లు నిండక ముందే...

(మొదటి పేజీ తరువాయి)తారు, మిక్సింగ్ ప్లాంట్లు ఉన్న వారే టెండర్లలో పాల్గొనాలని నిబంధన విధించారు. ఈ ప్లాంట్లు ఉన్న వారి సంఖ్య చాలా తక్కువ. ర.భ.శాఖలో భారీ ఎత్తున పనులు చేపట్టే గుత్తేదారులకే ఈ ప్లాంట్లు ఉంటాయి. పీఆర్ శాఖ కొత్త నిబంధన ప్లాంట్లు ఉన్న గుత్తేదారులకు కలిసి వచ్చింది. అంతా ఏకమై అధిక మొత్తానికి (ఎక్సెస్) పనులు దక్కించుకున్నారు. సగానికిపైగా పనులు టెండర్లలో కోట్ చేసిన దానికన్నా ఎక్కువకే పోయాయి. అయినా నిర్మాణాల్లో నాణ్యత మాత్రం లేదు. ర.భ.శాఖలో రూ.పదుల కోట్ల విలువైన పనులు దక్కించుకున్న గుత్తేదారులు ఆ పనులకు ప్రాధాన్యం ఇచ్చి ఈ పనులపై పెద్దగా శ్రద్ధపెట్టలేదు. ఆదరాబాదరగా రెండు మూడు రోజుల్లోనే పనులు పూర్తి చేసి చేతులు దులుపుకొన్నారు. ఆ సమయంలో పీఆర్ ఇంజినీర్లు పెద్దగా దృష్టిసారించకపోవడం.. కనీసం పర్యవేక్షణ చేయకపోవడంతోనే ప్రస్తుతం రహదారులు ఇలా కావడానికి కారణమనే భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

వివరాలు గుట్టుగానే...

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రహదారులు నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి.. రహదారి దూరం.. కేటాయించిన నిధులు..ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి, ఎన్ని క్యూబిక్ మీటర్ల కంకర, ఏ సైజు ఎంత కంకర, ఎంత తారు... ఎంత మందంలో వేస్తున్నారు. సీసీ రోడ్డు కలిసి ఉంటే ఏ గ్రేడ్ సిమెంట్.. ఎన్ని బస్తాలు వినియోగిస్తున్నారు.. షోల్డర్స్‌కు ఎంత మెటీరియల్ వినియోగిస్తున్నారు.. ఎన్ని సంవత్సరాల పాటు రహదారి నిర్వహణ చూస్తారు.. గుత్తేదారు వివరాలు అన్ని వివరంగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయాలి. కానీ వందల రోడ్లలో పట్టుమని పది రోడ్ల వద్ద ఈ బోర్డులు ఏర్పాటు చేయడం లేదు.

మరమ్మతులు చేయిస్తాం

రవిప్రకాశ్, పర్యవేక్షక ఇంజినీరు, పంచాయతీరాజ్ శాఖ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా

ప్యాకేజీల వారీగా పనులు రావడంతో కొన్ని పనులు ఆలస్యమయ్యాయి. చాలా వరకు పనులు పూర్తయ్యాయి. కొన్ని తుది దశలో ఉన్నాయి. సీఆర్ఆర్‌కు సంబంధించి గుత్తేదారులు అయిదేళ్లపాటు రహదారి నిర్వహణ చూడాలి. ఎక్కడైన రహదారులు దెబ్బతింటే వారితో మరమ్మతులు చేయిస్తాం. గుత్తేదారులకు చెల్లించాల్సిన కొంత మొత్తం శాఖ దగ్గర ఉంటాయి. వారు మరమ్మతులు చేయకపోతే ఆ మొత్తం వారికి చెల్లించం. నాణ్యత లోపిస్తే గుత్తేదారులపై చర్యలు తీసుకుంటాం.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్పీ

పశువుల తరలింపు జిల్లాలో నిషేధం

జిల్లా ఎస్పీ అనంతశర్మ

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో పశువుల తరలింపు, వధ నిషేధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అనంతశర్మ చెప్పారు. మంగళవారం జగిత్యాల మండలం తాటిపల్లి గోశాలలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు. పశువుల తరలింపును నిషేధించేందుకు జిల్లాలో అయిదు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం తెల్లవారుజామున వ్యానులో తరలిస్తుండగా వెల్గటూర్ మండలం రాజారంపల్లి సమీపంలో 33 ఆవులను ధర్మపురి సీఐ శ్రీనివాస్, వెల్గటూర్ ఎస్సై వెంకటేశ్వర్లు పట్టుకోగా వాటిని గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులతో మాట్లాడారు. పశువుల పోషణ సేవ చేస్తున్న నిర్వాహకులను ఎస్పీ అభినందించారు. ఆయన వెంట ఎస్‌బీ సీఐ సర్వర్, రూరల్, ధర్మపురి సీఐ శ్రీనివాసచౌదరి, శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్, శివకృష్ణ, వెంకటేశ్వర్లు, నవీన్, గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

జంగం సంక్షేమ మండలి అధ్యక్షుడిగా అమరేందర్



సమావేశంలో జంగం సంక్షేమ మండలి సభ్యులు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల జిల్లా జంగం సంక్షేమ మండలి అధ్యక్షుడిగా జగిత్యాల మండలం బాలపల్లికి చెందిన దొమ్మటి అమరేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బూస ప్రవీణ్, కార్యదర్శి ముమ్మాటి భద్రయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సమావేశం జగిత్యాలలో జరిగింది.



భూములు పరిశీలిస్తున్న దృశ్యం

దేవాలయ భూమి సర్వేపై వివాదం

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల-విద్యానగర్ రామమందిరం భూముల సర్వే విషయమై మంగళవారం వివాదం చోటు చేసుకుంది. సర్వే నెంబర్ 476, 477, 479, 480, 481 వాటి పక్కనే ఉన్న 472 సర్వే నెంబరును గుర్తించి హద్దులు నిర్ణయించాలన్న న్యాయస్థానం సూచన మేరకు సర్వే విభాగానికి చెందిన అధికారులు మంగళవారం సర్వే జరిపిందుకు ఏడుగురికి నోటీసులు జారీ చేశారు. సర్వే విభాగ సహాయ సంచాలకులు సోమ శేఖర్ సిబ్బందితో రాగా స్థానికుల్లో కొందరు ఆయనతో వాదన దిగారు. సర్వే చేయకుండా అక్కడి నుండి నిష్క్రమించారు.

మొక్కలు నాటకుంటే ఎలా!

(మొదటి పేజీ తరువాయి) హెచ్చరించారు.

డిగ్రీ కళాశాలలో పండ్ల మొక్కలు

జగిత్యాల ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం చదును చేసి క్రీడాస్థలం పోగా మిగిలిన స్థలంలో పండ్ల మొక్కలు నాటాలని కలెక్టర్ శరత్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి మొక్కలు నాటి డ్రిప్ ఏర్పాటు చేయాలన్నారు. మల్యాల మండల పరిషత్తు కార్యాలయం ఖాళీ స్థలంలోనూ పండ్ల మొక్కలు నాటాలని ఆదేశించారు. డీఆర్డీవో జె.అరుణశ్రీ, ఆర్డీవో డాక్టర్ నరేందర్, ఉద్యానవనశాఖ అధికారి ప్రతాప్‌సింగ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కిషన్, వైస్ ప్రిన్సిపల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి విభాగం ఆధ్వర్యంలో హరితహారం

జగిత్యాల, న్యూస్‌టుడే: జిల్లా మంచినీటి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హరితహారం కార్యక్రమం జరిగింది. ధరూర్ క్యాంపు సబ్ డివిజన్ కార్యాలయంలో ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా మంచినీటి విభాగ అధికారి రాంచందర్, ఏఈలు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రోత్సవాలు, బక్రీద్ వేడుకలకు గట్టి బందోబస్తు



మాట్లాడుతున్న డీఐజీ రవివర్మ

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: గణేష్ నవరాత్రోత్సవాలు, బక్రీద్ పండుగల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కరీంనగర్ రేంజ్ డీఐజీ సి.రవివర్మ పోలీసులు అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాల వద్ద పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంగళవారం కమిషనరేట్ కేంద్రంలో కరీంనగర్, రామగుండం కమిషనరేట్లు, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లోని పోలీసు అధికారులతో సమావేశం జరిగింది. కరీంనగర్ రేంజ్ డీఐజీ సి.రవివర్మ మాట్లాడుతూ... గణేష్ నవరాత్రోత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు శాంతి కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలన్నారు. వివిధ మతాలకు చెందిన ప్రార్థనా స్థలాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నవరాత్రోత్సవాలు ముగిసేంత వరకు రేయింబవళ్లు పెట్రోలింగ్ చేయాలని చెప్పారు. నిమజ్జనం కార్యక్రమం మధ్యాహ్నం నుంచి ప్రారంభమై అర్ధరాత్రి వరకు అనుమతులు తీసుకునేలా చూడాలని చెప్పారు. నిమజ్జనం ప్రాంతాల్లో అదనంగా క్రేన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. సీసీ కెమేరాల ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ సీసీ కెమేరాల ఏర్పాటులో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని చెప్పారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే ప్రజలకు సుహృద్భావ వాతావరణం కల్పించడానికి 5ఎస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్‌స్టేషన్ల ఆధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పశువుల సంతల్లో కూడా గోవుల అమ్మకాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోవుల రవాణా నియంత్రణ కోసం సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆధ్యాత్మిక, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రోత్సవాలు, బక్రీద్ వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో కరీంనగర్, రామగుండం కమిషనర్లు వి.బి కమలాసన్‌రెడ్డి, విక్రమ్‌జీత్ దుగ్గల్, జగిత్యాల, సిరిసిల్లా ఎస్పీలు అనంతశర్మ, విశ్వజిత్ కంపాటి, పెద్దపల్లి, మంచిర్యాల డీఎస్పీలు విజయేందర్‌రెడ్డి, జాన్‌వెస్లీ, ఏఎస్పీ సింధూశర్మ, ఏసీపీలు వి.తిరుపతి, జె.రామారావు, అశోక్‌కుమార్, ఎం.రవీందర్‌రెడ్డి, చిన్నయ్య, డీఎస్పీలు మల్లారెడ్డి, చంద్రశేఖర్, అవధాని, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతోనే రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం

రాయికల్, న్యూస్‌టుడే: గుత్తేదారులు ముందుకు రాని గ్రామాల్లో లబ్ధిదారుల కమిటీతో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ డీఈ తాండ్ర పాపారావు అన్నారు. మండలంలోని దావన్‌పల్లి గ్రామంలో మంగళవారం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 20 ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు అయిదుగురు కమిటీతో పాటు పంచాయతీ రాజ్ ఏఈ సంయుక్త ఖాతా తీసి ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నామని అన్నారు. గ్రామంలోని లబ్ధిదారులు తామే స్వయంగా నాణ్యతతో నిర్మాణం పూర్తి చేసుకునేందుకు జిల్లా పాలనాధికారి ప్రత్యేక అనుమతులు ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పడాల పూర్ణిమ, సర్పంచి ఒల్లోజు జలజ, ఏఈ ప్రసాద్, ఈవోపీఆర్డీ శ్యాంసుందర్‌రావు, కార్యదర్శి హరికృష్ణ, నాయకులు పడాల తిరుపతి, రాజేందర్, రెబ్బసు మల్లయ్య, భూక్య తిరుపతి గ్రామస్థులు తదితరులున్నారు.

పరిశ్రమల జోన్లుగా మూడు గ్రామాలు

జగిత్యాల, న్యూస్‌టుడే: జిల్లాలోని మూడు గ్రామాలను పరిశ్రమల జోన్లుగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ప్రతిపాదించారు. జిల్లాలో ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో ఉండటం ధాన్యం మిల్లుల సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రభుత్వ పరంగా స్థలాలను గుర్తించి రాయితీపై పరిశ్రమలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న విషయమై ఆలోచిస్తున్నారు. ధర్మపురి మండలం స్తంభంపల్లి, మగ్గడి, మల్లాపూర్ మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండటంతో ఆయా గ్రామాలను పరిశ్రమల జోన్లుగా గుర్తించాలన్న నిర్ణయానికి వచ్చారు.


విత్తనశుద్ధి కేంద్రానికి స్థలం

జిల్లాకు మంజూరైన విత్తన శుద్ధి కేంద్రానికి అవసరమైన స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ జగిత్యాల ఆర్డీవో నరేందర్‌ను ఆదేశించారు. లక్ష్మీపూర్, నూకపల్లి, చల్‌గల్ తదితర ప్రాంతాల్లో రహదారికి ఆనుకొని ఉన్న అనువైన స్థలాలను పరిశీలించాలని విత్తన శుద్ధి కేంద్రంతో పాటు, గోదాముల నిర్మాణం ఉంటుందని భారీగా వాహనాలు వచ్చే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అనువైన స్థలం ఎంపిక చేయాలన్నారు.

జిల్లాకు వర్ష సూచన

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో రానున్న అయిదు రోజుల్లోనూ ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉండి తేలికపాటి నుంచి మధ్యస్త వర్షసూచన ఉందని పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం ఏడీఆర్ డాక్టర్ ఎస్.లక్ష్మణ్ తెలిపారు. ఈనెల 23న 17 మి.మీ, 24న 12, 25న 15, 26న 19, 27న 15 మి.మీ చొప్పున వర్షసూచన ఉందన్నారు. నైరుతి దిశనుంచి గంటకు 5-8 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, గాలిలోతేమ 80-91 శాతంవరకు నెలకొంటుందన్నారు. కనిష్ఠంగా 23 డిగ్రీల సెల్సియస్ రాత్రి ఉష్ణోగ్రతలు, గరిష్ఠంగా 28-29 డిగ్రీల సెల్సియస్ వరకు పగటి ఉష్ణోగ్రతలు నెలకొంటాయని వివరించారు.

తెరపై ఈనాడు



జగిత్యాల

బాలాజీ- ఫిదా
నటరాజ్ - జయ జానకి నాయకా
దుర్గరాజ - ఆనందో బ్రహ్మ
శ్రీనివాస - లై
శ్రీరామా- నేనే రాజు నేనే మంత్రి

మెట్‌పల్లి

లక్ష్మి- జయ జానకి నాయకా
సాయికృష్ణ- నేనే రాజు నేనే మంత్రి

కోరుట్ల

లక్ష్మి- లై
కిన్నెర- నేనే రాజు నేనే మంత్రి

నిరంతర సాధనతో ప్రతిభకు పదును

- క్యారమ్ ఆటతో మానసిక ఒత్తిడికి దూరం
- రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారుల మనోగతం

న్యూస్‌టుడే, జ్యోతినగర్: నిరంతర సాధనతో క్యారమ్ పోటీలో ప్రతిభ చాటవచ్చు. ప్రతి ఎత్తూ ఒక కొత్తదనాన్ని సంతరించుకుంటుంది. చూపుడు వేలు, చిటికెన, బొటన వేళ్ల మధ్యలో స్ట్రైకర్ ఉంచి కొడితే లక్ష్యాన్ని ఇట్టే ఛేదించవచ్చు. క్యారమ్‌తో మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చని క్రీడాకారులు చెబుతున్నారు. రెండు రోజులుగా రామగుండం ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్యారమ్ పోటీల్లో వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొంటున్నారు. గతంలో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రతిభను కనబర్చిన క్రీడాకారులు మరోసారి సత్తా నిరూపించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో 'న్యూస్‌టుడే' మాట్లాడింది.


క్యారమ్స్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

2014లో జిల్లా ఛాంపియన్: సీహెచ్.మనోహర్‌రావు, కరీంనగర్



2014లో జిల్లా ఛాంపియన్‌షిప్ సాధించా. రాష్ట్ర స్థాయిలో క్వార్టర్స్ ఫైనల్ వరకు వెళ్లా. విజయం సాధించాలంటే ఏకాగ్రత ముఖ్యం. ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే ఆటలో రాణించవచ్చు. వ్యవసాయం చేస్తున్నా. అయినా క్యారమ్ ఆటకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తా. ప్రతిచోట ఆటలో పాల్గొని సత్తా నిరూపించుకుంటున్నా.

ప్రతీ పోటీలకు వెళ్తా: కె.కృష్ణ, ఖమ్మం



ఎక్కడ పోటీలు జరిగినా వెళ్తా. నా ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటా. ఇటీవల బెంగళూరులో ఓపెన్ సింగిల్స్, మిక్స్ డబుల్స్ పోటీల్లో తలపడ్డా. రెండు ట్రోఫీలు సాధించా. 2015లో ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి పతకం సాధించా. 2010 నుంచి క్యారమ్ సాధన చేస్తున్నా. రోజుకు 6 గంటలు క్యారమ్‌కే కేటాయిస్తున్నా. రాష్ట్ర స్థాయిలో బహుమతి సాధన దిశగా ముందుకు వెళ్తున్నా. మూడు బోర్డులు ఆడితే ప్రత్యర్థి ఆట తీరు అంచనా వేయవచ్చు. క్యారమ్ ఆడితే జీవితంలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది.

పరిశ్రమ స్థాయిలో పది సార్లు: బి.సత్యనారాయణ, వరంగల్



ఆర్టీసీలో పది సార్లు పోటీల్లో పాల్గొని, ఛాంపియన్‌షిప్‌ను పొందా. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందాను. 1995లో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటా. క్యారమ్ జీవిత లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది. చిన్నప్పటి నుంచి ఆటను నేర్పిస్తే తక్కువ వయసులో ఛాంపియన్లుగా మారతారు. ఓపికగా ఆడితే విజయాన్ని చూడవచ్చు.

అయిదు జాతీయ పతకాలు: జయకుమార్, హైదరాబాద్



చిన్నప్పటి నుంచే క్యారమ్‌పై గురి ఉంది. 1996 నుంచి 2000 వరకు అయిదు జాతీయ పతకాలు సాధించాను. 1998లో రాష్ట్రంలో మొదటి స్థానం సంపాదించా. ప్రతి ఆటలో పతకం సాధిస్తున్నా. రాష్ట్రంలోనే నెంబరు వన్‌గా ఉండాలనేది నా ధ్యేయం. చిన్న వయస్సు నుంచే ఆటలో ప్రావీణ్యం సంపాదిస్తే పతకాలు తేలికగా వస్తాయి.

మనసు పెట్టి ఆడితే మనదే: సయ్యద్ నయ్యర్, దుబాయి



మనసు పెట్టి ఆడితే ఆట మనదవుతుంది. రాష్ట్ర స్థాయి పోటీలకు దుబాయ్ నుంచి వచ్చా. 2006లో బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్ర పోటీల్లో ఛాంపియన్‌షిప్ సాధించా. జాతీయ స్థాయిలో 2014లో అమెరికాలో క్యారమ్ పోటీల్లో పాల్గొన్నా. నేషనల్ ఛాంపియన్ కావాలనే లక్ష్యంతో పోటీల్లో పాల్గొంటున్నా.


డబుల్స్‌లో మూడో స్థానం: సయ్యద్ మోహిజొద్దీన్, నిజామాబాద్



2015లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. డబుల్స్ పోటీలో మూడో స్థానం దక్కించుకున్నా. నిజామాబాద్‌లో క్యారమ్ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాం. 200 మందికి క్యారమ్‌లో శిక్షణ ఇచ్చా. జిల్లా స్థాయిలో అయిదు సార్లు పతకాలు సాధించా. చిన్నప్పటి నుంచే నేర్చుకుంటే 20 ఏళ్లకు ఉద్యోగాన్ని సాధించుకోవచ్చు. క్యారమ్ క్రీడాకారులకు ఉద్యోగాల్లో కోటా వర్తిస్తుంది. గతంలో క్యారమ్‌లో టచ్ పద్ధతి అమలులో ఉండేది. ఇటీవల దాన్ని తొలగించారు. ఈ ఆటలో ప్రత్యర్థి లక్ష్యానికి అందకుండా కాయిన్స్ ఛేదించాలి.


ఎల్లంపల్లి జలాశయంలో నీరు

ఎల్లంపల్లిలో స్వల్పంగా పెరిగిన నీటి మట్టం


144.53 మీటర్ల వరకు చేరుకున్న నీరు

అంతర్గాం, న్యూస్‌టుడే: అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాశయంలో నీటి మట్టం స్వల్పంగా పెరిగింది. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతం నుంచి భారీగా నీరు జలాశయంలోకి వచ్చి చేరింది. ప్రాజెక్టులో మంగళవారం ఉదయం ఇన్‌ఫ్లో 660 క్యూసెక్కులు ఉండగా సాయంత్రం 3,382 క్యూసెక్కులకు పెరిగింది. 148 మీటర్లకుగాను 144.53 మీటర్లకు నీటి మట్టం పెరిగింది. 20.175 టి.ఎం.సి.లకుగాను 11.7187 టి.ఎం.సి.ల నీటి నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 3,382 క్యూసెక్కులు కాగా ఔట్‌ఫ్లో 660 క్యూసెక్కులు ఉంది. ఇందులో ఎన్టీపీసీకి 242 క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు 220 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. 108 క్యూసెక్కుల నీరు ఎవాపొరేషన్ కారణంగా వృథా అవుతోంది. అలాగే సింగరేణి జైపూర్ థర్మల్ విద్యుత్తు కేంద్రం సమీపంలోని నది వద్ద నీటి నిల్వ ఉండేందుకు డ్యాం నుంచి దిగువ వైపునకు 90 క్యూసెక్కుల నీటిని నదిలోకి వదులుతున్నారు. భూగర్భ ద్వారం(రివర్స్ స్లూయిస్) గుండా ఈ నీటిని వదులుతున్నారు. కాగా, ఈ నెల 12న ప్రాజెక్టులో 143.84 మీటర్ల నీటిమట్టం, 10.4011 టి.ఎం.సి.ల నీటి నిల్వ ఉంది.

కుళ్లిన టేకు కాండాలు


కుళ్లిన టేకు కాండాలు ఇలా...

ఓదెల, న్యూస్‌టుడే: రైతులు పంట పొలాల గట్ల వెంట, ఖాళీ ప్రదేశాల్లో పెంచుకునేందుకు ప్రభుత్వం అటవీశాఖ ఆధ్వర్యంలో టేకు కాండాలు (స్టంప్స్) అందించింది. ఈ మేరకు అటవీశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలానికి 25 వేల స్టంప్స్ చొప్పున మొత్తం 3.5 లక్షలు సరఫరా చేశారు. కాగా వాటిలో ఎక్కువ మొత్తంలో కుళ్లిపోయి ఉండటంతో రైతులు తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. నర్సరీల్లో పెంచిన టేకు మొక్కలనే తీసుకునేందుకు అన్నదాతలు ముందుకు రాని నేపథ్యంలో కుళ్లిన కాండాలను ఎవరు తీసుకుంటారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టంప్స్‌ను శుద్ధి చేసి, పంపాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నాఫెడ్ ద్వారా పత్తి కొనుగోలు

మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బాపురెడ్డి


నాఫెడ్ ఎండీకి వినతిపత్రం ఇస్తున్న బాపురెడ్డి

జగిత్యాల, వేములవాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రస్తుత సీజన్‌లో పత్తి అధిక విస్తీర్ణంలో సాగు చేసినందున నాఫెడ్ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ లోక బాపురెడ్డి కోరారు. మంగళవారం దిల్లీలో నాఫెడ్ ఎండీ సంజీవ్‌కుమార్ చడ్డాను కలిసి రాష్ట్రంలో పంటల పరిస్థితి, మద్దతు ధరకు కొనుగోళ్ల విషయమై చర్చించారు. పత్తి కేవలం సీసీఐ కొనుగోలు చేస్తుందని నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తే రైతులకు మరింత మేలు కలుగుతుందన్నారు. నాఫెడ్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్‌కు సభ్యత్వం ఇచ్చి రాష్ట్ర విభజన అనంతరం రావాల్సిన షేర్లను బదలాయించాలన్నారు. గతేడాది కందులు కొనుగోలు చేయడం వల్ల రైతులకు మద్దతు ధర లభించిందని ప్రస్తుతం రైతులు పండించే వివిధ రకాల పంటల ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేసి గిట్టుబాటు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు బాపురెడ్డి తెలిపారు. సమస్యలు విని సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

బ్యాంకుల సమ్మె విజయవంతం

ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్ద నిరసన



ఇండియన్ బ్యాంకు జోనల్ కార్యాలయం వద్ద ఉద్యోగుల నినాదాలు

కరీంనగర్ వాణిజ్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల పటిష్టత, బడా కార్పొరేట్ మొండి బకాయిల వసూలు, సామాన్య ఖాతాదారుల పొదుపులపై అధిక వడ్డీ, బ్యాంకింగ్ సేవల ఛార్జీల తగ్గింపు వంటి అంశాలను డిమాండ్ చేస్తూ మంగళవారం ప్రభుత్వ రంగ బ్యాంకర్లు సమ్మె చేపట్టారు. సమ్మె నోటీసుకు కేంద్రం స్పందించక పోవడంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) పిలుపుతో జిల్లాలోని బ్యాంకులు తెరచుకోలేదు. ఈ సందర్భంగా ఎస్బీఐ, ఇండియన్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అలహాబాద్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు ప్రధాన కార్యాలయాల ఎదుట అధికారులు, ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టి డిమాండ్లను నినదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీన ప్రణాళికను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఐచ్ఛిక రుణ ఎగవేతను క్రిమినల్ నేరంగా పరిగణించాలని, మొండి బాకీల వసూలుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఏ ప్రైవేటు బ్యాంకు మూతపడ్డా ఖాతాదారులకు డిపాజిట్లపై బీమా ఉన్నందున ఎలాంటి నష్టం జరగలేదని, కేంద్రం డిపాజిట్ల బీమా కార్పొరేషన్‌ను రద్దు చేస్తుండటంతో ఖాతాదారులకు బ్యాంకులు ఎలా భరోసా కల్పిస్తాయని ప్రశ్నించారు. నిరర్థక ఆస్తుల భారాన్ని సామాన్యులపై ఛార్జీల రూపంలో వసూలు చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నోట్ల రద్దు సమయంలో బ్యాంకులు చేసిన వ్యయాన్ని ప్రభుత్వం భరించాలన్నారు. ఖాతాదారులకు బ్యాంకు సేవలను సులభంగా, చౌకగా అందించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకుంటే పది లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు సమ్మె బాట పట్టనున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ స్టాఫ్ యూనియన్ కరీంనగర్ శాఖ బాధ్యులు రాధాకిషన్, కె.వెంకటేశ్వర్లు, ఎం.రత్నాకర్, జీవన్, పవన్, మాధవి, పోచయ్య, శేఖర్, యాసిన్, యూబీఐ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.జగన్నాథం, నాయకులు రాహుల్ రాజ్, కృష్ణమూర్తి, ఆంజనేయులు, సాగర్, శంకర్, ఇండియన్ బ్యాంకు ఎంప్లాయ్స్ యూనియన్ నాయకులు జుట్టు రాకేశ్, ఖదీర్, రంజిత్, శ్రీకాంత్, నరేశ్, వరప్రసాద్, సాయి, వెంకన్న, ఆంధ్రాబ్యాంకు అవార్డు ఎంప్లాయ్స్ యూనియన్ జోనల్ సెక్రటరీ శ్రీరాం భద్రయ్య, నాయకులు పి.శంకర్, వి.దామోదర్, కె.సురేందర్ రాజ్ కుమార్, అలహాబాద్, ఓరియంటల్, బ్యాంకు ఆఫ్ కామర్స్, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, బ్యాంకు ఆఫ్ బరోడా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్బీఐ ప్రధాన శాఖ వద్ద ఉద్యోగుల నిరసన

జగిత్యాల

కనీస వేతనం అమలు చేయాలి

రాయికల్: కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని మండలంలోని పలు పంచాయతీల కారోబార్లు మంగళవారం డిమాండ్ చేశారు. గ్రామంలోని పంచాయతీల ముందర మంగళవారం శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు, కారోబార్లు, పంపు అపరేటర్లు, ఎలక్ట్రీషియన్లకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల రాజేందర్, శంకర్, చాంద్ పాషా, ప్రశాంత్, రాజేందర్, స్వామి తదితరులున్నారు.



రాయికల్‌లో మట్టిగణపతులను ప్రదర్శిస్తున్న దృశ్యం

మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: అనవసర ఆడంబరాలకు పోకుండా మట్టి గణపతులను పూజించడం ద్వారానే ముక్తి లభిస్తుందని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడార్ల లక్ష్మీనర్సయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టి గణపతుల ఆవశ్యకతను తెలియజేస్తూ పర్యావరణంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చెరుకు మహేశ్వరశర్మ, మంజులారాణి, తిరుపతి, జ్యోతి, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులకు వసతులు కల్పించాలని విన్నపం

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణంలో ఈ నెల 25న నిర్వహించే వినాయక నవరాత్రులను పురస్కరించుకుని వసతులు, సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీగణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బల్దియా అధ్యక్షురాలు టి.విజయలక్ష్మికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు వీరబత్తిని రాజమల్లయ్య, వేముల సంతోష్, వొల్లెం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు

జగిత్యాల విద్యానగర్: జగిత్యాల-కరీంనగర్ రహదారిలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవస్థానంలో సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ నెల 25న విగ్రహ ప్రతిష్ఠ, 27 నుంచి మహా నైవేద్యం, సామూహిక కుంకుమ పూజలు, కోలాటం, అన్నదాన కార్యక్రమం, 3న నిమజ్జనం ఉంటుందని చెప్పారు.

యువతిని వేధించినందుకు కేసునమోదు

ధరూర్(జగిత్యాల గ్రామీణం): ప్రేమించమంటూ ఓ యువతిని వేధించినందుకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల మండలం ధరూర్ గ్రామానికి చెందిన యువతి(18)ని అదే గ్రామానికి చెందిన మ్యాదరి గణేశ్ (22) అనే యువకుడు గత కొంతకాలంగా వేధిస్తున్నాడు. యువకుడి వేధింపులు ఎక్కువ కావడంతో బాధితురాలు జగిత్యాల రూరల్ పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు గణేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అధ్యాపకుల నిరసన

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: వేతన సవరణ నివేదికను బహిర్గత పరచడంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. ఇతర ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తరువాతే ఏడో యూజీసీ వేతన సవరణ అమలు చేయాలని, అందరికీ పాత పింఛను పద్ధతిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.



నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

వైకుంఠధామం నిర్మాణానికి భూమిపూజ

రాయికల్: మండలంలోని అయోధ్య గ్రామంలో వైకుంఠధామం నిర్మాణానికి మంగళవారం ఎంపీపీ పడాల పూర్ణిమ భూమి పూజ నిర్వహించారు. గ్రామస్థులకు ఇబ్బందులు పడకుండా త్వరలోనే నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి ఎడ్మల శారద, ఎంపీటీసీ సభ్యురాలు సిరిపురం లక్ష్మి, ఎంపీడీవో బాలె శివాజీ, కార్యదర్శి తదితరులున్నారు.

నిధులు లేక నీరసం

- ప్రాదేశిక నియోజకవర్గాల్లో అభివృద్ధి కరవు
- అలంకార ప్రాయంగానే ఎంపీటీసీ సభ్యులు

రాయికల్, న్యూస్‌టుడే: "అన్న మా కాలనీలో నీళ్లు రావడం లేదు? మా ప్రాంతంలో సీసీ రోడ్డు వేయరూ? ఊరిలో మురుగు కాల్వలు నిర్మించరూ? అంటూ ప్రజాప్రతినిధులను అడగడం సహజమే.. ఎంపీ, ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు సర్పంచులకు ఇలాంటి చిన్న పనులు చేయించడం సులువే.. ఎంపీటీసీ సభ్యులకు ఇలాంటి వినతులు అందుతున్నా.. నిధులు ఇచ్చేవారు లేకపోవడంతో ప్రజలకు ముఖం చూపలేక అవస్థలు పడుతున్నారు. కొందరు నిలదీస్తున్నా తలవంచుకుని వెళతున్నారు. ఎంపీటీసీ సభ్యుల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

దేశంలో అయిదంచెల వ్యవస్థలో భాగంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు జనాభా ప్రాతిపదికన సుమారు 2000 నుంచి 3000 ఓటర్ల పరిధిలో ప్రాదేశిక నియోజకవర్గాలను ఏర్పాటు చేశారు. ఒక్కో ప్రజాప్రతినిధిని(ఎంపీటీసీ) ఎన్నుకుని మండల పరిషత్తు వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యులు పాలకవర్గాన్ని ఎన్నుకుని గ్రామాలను అభివృద్ధి చేసే మండల పరిషత్తు వ్యవస్థ ప్రస్తుతం నిధులు లేక నీరుగారింది. మండల పరిషత్తుకు ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్రం నిధులు విడుదల చేయకపోవడంతో గత మూడేళ్లు దాటినా నిధులు లేక ఎంపీటీసీ సభ్యులు ఆయా ప్రాదేశిక నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 800 పై చిలుకు స్థానాలుండగా జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల-23 స్థానాలు, సారంగపూర్-13, రాయికల్-18 ఎంపీటీసీ స్థానాలున్నాయి.



ప్రతి సభ్యునికి సుమారు 4వేల జనాభా గల ప్రాదేశిక నియోజక వర్గాలున్నాయి. ప్రతి కాలనీలో మురుగునీటి కాల్వలు, నీటి సరఫరా, సీసీ రోడ్ల నిర్మాణం తదితర సమస్యలు ఉండగా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి నిధులు విడుదల చేయలేదు. గతంలో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు, బీఆర్‌జీఎఫ్, రాష్ట్ర ఆర్థిక నిధులు, జనరల్ ఫండ్ నిధులు ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులు అందజేస్తుండేవారు. కాని ప్రభుత్వం నిధులు ప్రస్తుతం నేరుగా పంచాయతీలకు విడుదల చేయడంతో ప్రాదేశిక నియోజకవర్గాలకు నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి చేయలేకపోతున్నామని పలువురు ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి కేవలం నామమాత్రమే నిధులు రాగా సాధారణ ఖర్చులకే వినియోగించారు. ఇప్పటికైనా మండల పరిషత్తుకు అధిక శాతం నిధులు కేటాయించాలని ఎంపీటీసీ సభ్యులు కోరుతున్నారు.

నీటి ఇబ్బందులు తీర్చలేక పోతున్నాం

- తలారీ నాగమణి, ఎంపీటీసీ సభ్యురాలు మైతాపూర్



గ్రామాల్లో మురుగు కాల్వలు, సీసీ రహదారుల ఏర్పాటు మాత్రమే కాకుండా గ్రామాల్లో నీటి ఇబ్బందులు తీర్చేందుకు పనులు ప్రారంభించాలంటే నిధులు రాకపోవడంతో శివారు గ్రామాలలో నీటి కొరత తీర్చలేక పోతున్నాం. ఉపాధి నిధులు తప్ప గ్రామాలకు నిధులు లేక ఇబ్బందిగా మారింది. గ్రామజ్యోతి ప్రణాళిక ప్రకారం మండల పరిషత్తుకు నిధులు కేటాయించాలి.

నిధులు విడుదల చేయాలి

- ఎద్దండి సింధూజ, ఎంపీటీసీ సభ్యురాలు, రాయికల్



నిధులు లేక పోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. పంచాయతీలకే కాకుండా ఎంపీటీసీ సభ్యులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఈ విషయంపై నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల కేటాయింపు పెంచి గ్రామాలను అభివృద్ధి చేయాలి.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి

జగిత్యాల, న్యూస్‌టుడే: గణేష్ నవరాత్రుల వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి. నరేందర్ అన్నారు. మంగళవారం దేవిశ్రీ గార్డెన్స్‌లో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిమలు ఏర్పాటు చేసేవారు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు, విద్యుత్తు శాఖల నుంచి అనుమతులు పొందాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారి మధ్యలో ఏర్పాటు చేయరాదన్నారు. ప్రతిష్ఠించే రోజు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా నిర్వాహకులు శ్రద్ధ వహించాలని ఆర్డీవో అన్నారు. డీఎస్పీ పి. కరుణాకర్, పురపాలక ఛైర్‌పర్సన్ టి. విజయలక్ష్మి, తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏడీఈ అనిల్‌కుమార్, పట్టణ సీఐ రత్నపురం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాలలో మాట్లాడుతున్న ఆర్డీవో నరేందర్

బీర్‌పూర్: గ్రామాల్లో వినాయక ఉత్సవాలు, బక్రీదు పండగలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తహసీల్దారు రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం బీర్‌పూర్‌లో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా ఎలాంటి ఉత్సవాలు నిర్వహించొద్దని, ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఆరోగ్యం, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీపై సమావేశం

జగిత్యాల క్రీడా విభాగం, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణం ఎంఆర్‌సీ కేంద్రంలో మండల విద్యాధికారి ఎం.నారాయణ ఆధ్వర్యంలో పీడీ, పీఈటీల సమావేశం మంగళవారం నిర్వహించారు. మండల స్థాయి ఆటల పోటీలను ఈ నెల 29 నుంచి 31 వరకు నిర్వహించాలని షెడ్యూలు ఖరారు చేశారు. ఇందులో భాగంగా 29న ప్రభుత్వ పురాతన పాఠశాలలో బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు, 30న మినీ స్టేడియంలో, బాల, బాలికలకు అథ్లెటిక్స్, 31న ప్రభుత్వ పురాతన పాఠశాలలో బాలురకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ నిర్వహించనున్నారు. 14 నుంచి 17 ఏళ్ల లోపు క్రీడాకారులు పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. ప్రయివేటు పాఠశాల నిర్వాహకులు ఈ నెల 28 లోగా ప్రవేశ రుసుము చెల్లించి తమ పాఠశాలల పేర్లు నమోదు చేసుకోవచ్చుని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, జట్లను ఖరారు చేసేందుకు అదే రోజు సాయంత్రం 4 గంటలకు డ్రా ద్వారా ఎంపిక చేయనున్నారు. ప్రవేశ రుసుం స్వీకరణ తదితర వివరాలకు 98486 34833 చరవాణిపై పీఈటీ జమునారాణిని సంప్రదించవచ్చుని నిర్వాహకులు చెప్పారు. సమావేశంలో అర్బన్ మండలం కార్యదర్శి వి.శ్రీనివాస్, పీడీ రవినాయక్, నయీంబేగ్, పీఈటీలు కె.గంగాధర్, పి.విజ్ఞాన్, బి.వెంకటేశ్, కె.కిరణ్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఇంటింటా సర్వే

సారంగాపూర్, న్యూస్‌టుడే: సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి, సారంగాపూర్ గ్రామాల్లో రెవెన్యూ దస్త్రాల పరిశీలనలో భాగంగా ఇంటింటా సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతుల వివరాలను నమోదు పట్టాదారు పుస్తకాల సవరణ చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దారు వసంత, నాయబ్ తహసీల్దారు శ్రీనివాస్, సీనియర్ సహాయకులు మధుసూదన్‌రావు, రెవెన్యూ పరిశీలకులు వంశీకృష్ణ, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

రాయికల్ పట్టణం: రాష్ట్రంలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలని పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జితేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన పీఆర్‌టీయూ మండల శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. బోధన సిబ్బందితో జిల్లా విద్యాధికారి పోస్టులను భర్తీ చేస్తూనే నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఉపవిద్యాధికారి పోస్టులను మంజూరు చేయాలన్నారు. సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు పూర్తి మద్దతు తెలుపుతూ సీపీఎస్ రద్దుకు కృషి చేస్తామన్నారు. అనంతరం నిర్వహించిన పీఆర్‌టీయూ మండల శాఖ ఎన్నికల్లో నూతన అధ్యక్షునిగా రాపర్తి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంతి సతీష్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, పొన్నం రమేష్, కుంబాల శ్రీనివాస్, సింగని రాందాస్, గంగారాజం పాల్గొన్నారు.

నర్సింగాపూర్‌లో టీకాలు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల మండలం నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో తట్టు, రుబెల్లా టీకాలను విద్యార్థులకు వేశారు. టీకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి జనగం రాణి, ఎంపీటీసీ సభ్యుడు రొండి రాజనర్సయ్య, విద్యాకమిటీ ఛైర్మన్ జనగం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో నుంచి క్షేత్రసహాయకుడి తొలగింపు

బీర్‌పూర్, న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి క్షేత్ర సహాయకుడిని తొలగిస్తూ డీఆర్డీడీఏ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధి హామీ పథకం కూలీలకు పని కల్పించడంతో విఫలమ్వడమే కాకుండా కూలీలకు పనులు కల్పించడంలో 1.78శాతం ఉండగా, సమీక్ష సమావేశాలకు తరచూ గైర్హాజరు అయినందుకుగాను విధుల్లో నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

నిరుపేదల ఇంట కొత్త వెలుగు

భూ పంపిణీతో రైతులుగా మారిన దళితులు ✦ నీటి వసతి కల్పిస్తే మరింత ప్రయోజనం

బీర్‌పూర్, న్యూస్‌టుడే: వారికి వ్యవసాయం చేయడం తెలుసు.. సొంత భూమి లేదు.. నిత్యం ఇతరుల పొలాల్లో పని చేస్తారు.. లేదంటే కౌలుకు తీసుకుంటారు.. ఏళ్ల తరబడి అదే జీవితం. తమ జీవితాలు ఇక అంతే అనుకున్న సమయంలో సర్కారు వారికి చేయూత అందించింది. వారి జీవితాల్లో వెలుగులు నింపింది. భూ పంపిణీలో వారికి భూమిని అందజేయగా నేడు సొంతంగా వ్యవసాయం చేస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బీర్‌పూర్ మండలంలోని కమ్మునూర్‌లో 17 మందికి, తాళ్లధర్మారంలో 20 మంది దళితులకు ప్రభుత్వం భూములను పంపిణీ చేసింది. ఇందులో కమ్మునూర్‌లో వివాదంతో సాగులోకి రానప్పటికీ తాళ్లధర్మారంలోని దళితులు ప్రభుత్వం అందించిన భూములను సాగులోకి తెచ్చుకుని పంటలు పండిస్తున్నారు. తాళ్లధర్మారంలో భూమిలేని దళిత కుటుంబాలను గుర్తించి 20 దళిత కుటుంబాలకు 31 ఎకరాలను ఎకరా భూమిని రూ. 5లక్షలకు ఎకరం చొప్పున కొనుగోలు చేసి మరీ పంపిణీ చేసింది. ప్రభుత్వం అందించిన భూములను దళితులు సాగులోకి తీసుకొచ్చారు. ఒక్కో దళితుడి ప్రభుత్వం 1.20 ఎకరాల చొప్పున అందించింది. భూములను గతేడాది వ్యవసాయ శాఖ నుంచి పెట్టుబడుల కోసం నిధులు కేటాయించగా లబ్ధిదారులు వాటిని సాగులోకి తీసుకొచ్చారు. కొందరు వరిపంట వేసుకోగా, మరికొందరు పత్తి సాగు చేశారు. భూములు సాగులోకి రావడంతోపాటు పంటలు ఏపుగా వస్తుండటంతో వారిలో సంతోషం వ్యక్తమవుతోంది.


దళితులు సాగు చేసుకుంటున్న వరిపంట

నీటి వసతి కల్పిస్తే మరింత మేలు

దళితులకు అందించిన భూములకు నీటి వసతి కల్పిస్తే మరింత మేలు కలుగుతుంది. అందించిన భూములు ఒకే చోట కాకుండా రెండు ప్రాంతాల్లో ఉండగా ఒక ప్రాంతంలో నీటి వసతికి కొంత ఇబ్బందిగా ఉండగా మరో ప్రాంతంలో చెరువు నీటితో పంటలను సాగు చేసుకునే వీలుంది. నీటి వసతి లేని ప్రాంతంలో ఇప్పటికే ఎత్తిపోతల పథకం ఉన్నప్పటికీ మరమ్మతులు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. ఎత్తిపోతల పథకాన్ని మరమ్మతులు చేపట్టి భూములకు సాగునీటి వసతి కల్పించినట్లయితే రెండు పంటలు పండుతాయి. దళితులకు అందించిన భూములలో సామూహిక వ్యవసాయ భావులను ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించాలని కోరుతున్నారు.


ప్రభుత్వం అందించిన భూమిలో సాగు చేసుకున్న పత్తిపంట

పంటల సాగుతో సంతోషంగా ఉంది

-తీగల జీవజల, లబ్ధిదారు



భూములు లేకపోవడంతో కూలీ పనులకు వెళ్లే పరిస్థితి ఉండేది. అదీ కూడా కూలీ సరిగా లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడాల్సి వచ్చేది. ప్రస్తుతం ప్రభుత్వ భూములను అందించడంతో పంటలను సాగు చేసుకోగలుగుతున్నాం. దళితులకు ప్రభుత్వం భూమి అందించడమే కాకుండా సాగులోకి రావడం సంతోషంగా ఉంది.

ఎత్తిపోతల పథకంతో నీటిని అందించాలి

-నారపాక జమున, లబ్ధిదారు



ప్రభుత్వం అందించిన భూములకు ఎత్తిపోతల పథకంతో నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం పథకం ఉన్నప్పటికీ మరమ్మతులు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. పథకాన్ని మరమ్మతులు చేపడితే దళితుల భూములతోపాటు గిరిజనులకు చెందిన భూములు కూడా సాగులోకి రానున్నాయి. భూములకు నీరందించేలా చూసినట్లయితే రెండు పంటలు సాగులోకి రానున్నాయి.


సారంగాపూర్‌లో నృత్యాలు చేస్తున్న బాలికలు

అలరించిన స్వాగతోత్సవం

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: జగిత్యాలలోని ఎన్.ఎస్.వి డిగ్రీ కళాశాల బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 'మాన్‌సూన్' పేరిట మంగళవారం విరూపాక్షి గార్డెన్స్‌లో స్వాగతోత్సవ వేడుకను జరిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఎన్.ఎస్.వి విద్యాసంస్థల అధినేత ముదుగంటి నవీన్‌రెడ్డి, డీన్ గోపు మునీందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, ఏవో శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్వాగతోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్‌బాబు, మండల ఉపాధ్యక్షుడు కొండ్ర రాంచందర్‌రెడ్డి, సర్పంచి ఆసాల జయ,. ప్రధానోపాధ్యాయులు పూసారం, దేవారాణి, అధ్యాపకులు సురేష్, గంగన్న, సాహెబ్, మహేష్, భద్రయ్య, రాజు, భాగ్య, సుజాత, అనిత పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మొక్కను దత్తత తీసుకోవాలి

అల్లీపూర్(రాయికల్),న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దత్తత తీసుకోవాలని ఎంపీడీవో బాలె శివాజీ అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో హరిత హారం కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో మొక్కల రక్షణకు చేపట్టిన కృషిని ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఇళ్లలో సైతం విద్యార్థులు మొక్కలు నాటి కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి బాలె శోభరాణి, ఎంపీటీసీ సభ్యుడు అత్తినేని గంగారెడ్డి, ఎంఈవో శ్యాంసుందరచారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

తెరాస యువజన విభాగం సంబురాలు

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టడే: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన అగ్రికల్చరల్ లీడర్ షిప్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా తెరాస యువజన విభాగం నాయకులు జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా యుజవన నాయకుడు ద్యావ సురేశ్, పట్టణ శాఖ అధ్యక్షుడు కత్రోజు గిరి, పవన్, రాజ్‌కుమార్, ఫిరోజ్, రాజు, మనోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకట్రామిరెడ్డి జయంతి

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: సంఘ సంస్కర్త రాజబహదూర్ వెంకటరామిరెడ్డి జయంతిని జగిత్యాల జిల్లా రెడ్డి ఐక్యవేదిక, రెడ్డిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాలలోని చాణక్య పాఠశాలలో జరిపారు. వెంకటరామిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించి కేకును కత్తిరించి మిఠాయిలు పంచారు. ప్రజావికాస ఉద్యమాలకు వెంకటరామిరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. రెడ్డిఐక్య వేదిక జిల్లా కన్వీనర్ నేరెళ్ల భూమారెడ్డి, సమన్వయకర్త అన్నెడి మనోహర్ రెడ్డి, నాగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎన్నం కిషన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చిన్నారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో హరితహారం

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: హరితహారంలో భాగంగా స్థానిక 9, 30 వార్డుల్లో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. పురపాలక అధ్యక్షురాలు విజయలక్ష్మి, తెరాస నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్ రహదారి పక్కన మొక్కలు నాటారు. హరితహారంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవేందర్‌నాయక్, అల్లాల సరిత, కోర్టు శ్రీను, సిరిసిల్ల శ్రీనివాస్, దావ సురేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత అంకితభావం గల తెరాస కార్యకర్తలదే అని తెరాస నియోజకవర్గ బాధ్యులు సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వీఎస్ గార్డెన్‌లో తెరాస ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెరాస పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసే దిశగా పార్టీ అనుబంధ, బూత్ కమిటీలను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస మండలాధ్యక్షులు పడాల తిరుపతి, ఎంపీపీ పడాల పూర్ణిమ, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఉదయశ్రీ, ధర్మపురి దేవస్థానం సభ్యులు రమ్య, సీనియర్ నాయకులు మోహన్, మోర హన్మండ్లు, రమాదేవి, గంగారెడ్డి, రాజిరెడ్డి, సాయగౌడ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.


రాయికల్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

రాయికల్ పట్టణం: ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని, రైతు సంక్షేమం తెరాసతోనే సాధ్యమని రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఎనుగందుల ఉదయశ్రీ అన్నారు. భారత వ్యవసాయ ఆహార సంస్థ ప్రతి సంవత్సరం ప్రకటించే వ్యవసాయ నాయకత్వ పురస్కారం ఈ యేడు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రావడంతో మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు గంగారెడ్డి, జీవన్‌రెడ్డి, సంజీవ్, చిన్నకిష్టగౌడ్, మోహన్‌రెడ్డి, మల్లేశం, నర్సరెడ్డి, వెంకటేశం, జల్పతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో పూజలు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల మండలం తాటిపల్లి సురభిగోశాలలో తమిళనాడు ఆర్యవైశ్య వాసవిక్లబ్ అధ్యక్షుడు ఆదికేశవులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గోశాలలో గోవులను పరిశీలించిన ఆయన గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవుల సంరక్షణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయన వెంట జగిత్యాల, కోరుట్ల, వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, ఎలిమిల మనోజ్ పాల్గొనగా గోశాల అధ్యక్షుడు డాక్టర్ తురక రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారు కమలాకర్‌రావు, కోశాధికారి ఈశ్వరయ్య, మంచాల జగన్, జడిగె పురుషోత్తం, గంప ప్రకాశ్, ప్రదీప్, దొంతుల శివకుమార్, మాడిశెట్టి రవీందర్, ఉషాకిరణ్, కమటాల శ్రీనివాస్, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఆదికేశవులు

బ్యాంకుసిబ్బంది సమ్మె

జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే: బ్యాంకు సిబ్బంది సమ్మెలో భాగంగా మంగళవారం జగిత్యాలలోని బ్యాంకుల సిబ్బంది విధులకు వెళ్లకుండా సమ్మెలో పాల్గొన్నారు. సిబ్బంది రాకపోవడంతో అన్ని బ్యాంకులు తెరచుకోలేదు. పలుబ్యాంకుల ఎదుట సిబ్బంది నిరసన ప్రదర్శనలు చేపట్టి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. జగిత్యాలతో పాటుగా జిల్లాలోని అన్ని బ్యాంకులుకూడా సిబ్బంది సమ్మెతో మూతపడటంతో విషయం తెలియక బ్యాంకులకు వచ్చిన ఖాతాదారులు ఇబ్బందులకు గురయ్యారు.


నిరసన తెలుపుతున్న బ్యాంకు సిబ్బంది

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

రూ॥ 250/-లకే క్యాండిల్స్ & ధూప్‌స్టిక్స్ శిక్షణ. క్యాండిల్ మెటీరియల్‌తో పాటు ధూప్‌స్టిక్ మెటీరియల్ ఉచితం. ఇతర ఫీజుతో 9 రకాల ప్రొడక్ట్స్ నేర్పించబడును. GK క్యాండిల్స్, KNR. Cell: 83741 47277/ 91604 32855.

GST సువిధ సెంటర్స్ ప్రాంఛైజీ కోసం జిల్లాలోని అన్ని మండలాల వారీగా INTERNET & MEESEVA మరియు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వివరాలకు సంప్ర: 97017 51551, 91770 21347.

WANTED

GST ప్రాంఛైజీలు
GST సువిధా ప్రొవైడర్
Old కరీంనగర్
జిల్లాలో కేంద్రాలు ఏర్పాటు చేయుటకు ప్రాంతాల వారిగా ప్రాంఛైజీలు ఇవ్వబడును.
సంప్రదించండి
KNR: 9676840816
JTL: 8179915433

FOR SALE

LMD కాలనీ తిమ్మాపూర్ నందు ఫాస్ట్‌ఫుడ్ సామాగ్రి మరియు హోటల్ సామాగ్రి అమ్మబడును. Cont: 77026 73662, 98495 07178, 94403 45807.

COMPUTER EDUCATION

MULTIMEDIA

ARENA యానిమేషన్‌లో విద్యార్థిగా చేరండి. ఉద్యోగంతో వెళ్ళండి! 10th/ ఇంటర్/ డిగ్రీ (P/F) అయిన వారికి శుభవార్త! గత 20 సం॥లుగా 20 దేశాలలోని 5 లక్షలకుపైగా విద్యార్థులకు నిరుద్యోగులకు "మల్టీమీడియా యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ (VFX)" కోర్సుల్లో శిక్షణనిచ్చి దేశవిదేశీ సంస్థలలో & సినీ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక సంస్థ. అరీనా యానిమేషన్- ఇప్పుడు మన కరీంనగర్ బ్రాంచి వార్షికోత్సవం సందర్భంగా మొదటి 10 అడ్మిషన్లకు 50% వరకు ఫీజు రాయితీ (లేదా) ఫ్రీ Laptop# సెల్: 99513 77744.

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

B.Sc Agriculture, B.Sc Horticulture, B.Sc Forestery in central University Collages for Admissions Contact for more details Doctors Educational Consultance KNR. 77022 20326.

MARRIAGE SERVICES

వైశ్యవధూవరుల 8వ పరిచయ వేదిక 27.08.2017 డాక్టర్స్, ఇంజనీర్స్, వ్యాపారస్తులకు ఎలాంటి కమీషన్ లేకుండా ఒకే రిజిస్ట్రేషన్ ఫీజుతో ప్రతి నెల. సుమంగళి సేవా సంస్థ, నిజామాబాద్. 92469 13222.

REAL ESTATE

HOUSE FOR SALE

రేకుర్తి గ్రా.ప. రోడ్‌లో SF 104 గ॥లలో నూతనంగా నిర్మించిన 3+1 బిల్డింగ్ అమ్మబడును & ఓపెన్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 89193 90609.

కరీంనగర్‌కు 6 కిలోమీటర్ల దూరంలో చింతకుంట పరిధిలో ఆరగుంట జాగలో కంప్లీట్ ఇల్లు అమ్మబడును నో బ్రోకర్స్. Cell: 94417 29086, 81068 18446.

KNR నుండి 5km దూరంలో చింతకుంట గ్రా॥లో గ్రామపంచాయితి సమీపంలో 205 sq. yards తూర్పు/ ఉత్తరం గల నూతనంగా నిర్మించిన Rcc బిల్డింగ్ అమ్మబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. Cell: 83310 12652.

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 77020 16545.

LAND FOR SALE

KNR to జగిత్యాల రోడ్‌లో వెంకటాయిపల్లి స్టేజి వద్ద హైవే రోడ్‌కు 250 మీటర్ల దూరంలో సర్వీస్ రోడ్ ఫేసింగ్ ఆనుకొని 4 ఎకరముల భూమి అమ్మబడును. ఇండస్ట్రీస్‌కు, పౌల్ట్రీలకు, స్కూల్స్, కాలేజీలకు అనుకూలంగా ఉండును. (జగిత్యాల జిల్లా పరిధిలో కలదు). సంప్ర॥ 85002 09936/ 85002 20936.

PLOT FOR SALE

కరీంనగర్ కట్టరాంపూర్ మహాలక్ష్మి గుడి దగ్గర S/F గల 60 ఫీట్ల రోడ్‌కు ఆనుకొని 288 చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. గుంటకు 13 లక్షలు Fix. Cont: 93938 66660.

పెద్దపల్లి జిల్లా భూమ్‌నగర్ క్లాస్ 1 లొకాలిటీలో ఉత్తరం ఫేస్‌తో కల్గిన 527 గ॥ 2 రోడ్లు కల్గిన ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98492 10517.

LEASE / RENT

కరీంనగర్ నడిఒడ్డున ముకరాంపురలో 7హిల్స్ దగ్గర బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. హాస్పిటల్స్, బ్యాంక్స్, చిట్‌ఫండ్స్, కమర్షియల్, బిజినెస్ or రెసిడెన్షియల్‌కు Contact: 98663 06906.

JOBS

WANTED LECTURERS IN REPUTATED DEGREE COLLEGE SUBJECTS:MATHS, COMPUTERS AND ZOOLOGY.CONTACT IMMEDIATELY:98492 92341, 94407 43088.

Dynamic, Smart Candidates to Promote 2000 Acres Townships Project Assured income M/F Welcome. Ph: 91779 96667

Urgently Required for a Reputed School female Cook, Primary Teacher and Male Warden.Cont: 73865 60190.

Wanted Cleaning Staff for Hamad International Airport-Doha, Qatar Qly:- Min 10th Age Below 35 Years Last Date:- 31/8/2017 for more details ✆ 7989880705/ 9393133433

Urgent Openings for Data Entry form filling Jobs & Home based works also available. For details Cont: 95159 78913, 73302 35852.

Computer Operators (M/F), Staff Nurse (ANM/GNM), O.T Assistants, Marketing Executives for a Multi Speciality Hospital Karimnagar. Cont: 77991 55565, 92467 73388.

కరీంనగర్‌లోని హాస్పిటల్స్‌కి స్థానిక సెక్యూరిటి గార్డులు కావలెను. జీతం: 7500/- ESI + PF సౌకర్యం సివిల్ హాస్పిటల్ వెనుక మాక్స్‌క్యూర్ హాస్పిటల్ రఘురామ్ 96668 77880.

స్పాట్ జాయినింగ్, డైరెక్ట్ జాబ్, Hydలో MNC కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సె॥ గార్డ్స్ కా॥, జీ: 10-20 వేలు, ఫ్రీరూం, మీల్స్, ESI, PF. ✆ 7995921759, 9000029342.

HYDలో గల ప్రముఖ Ltd కంపెనీలకు హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్, B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్ అర్జెంట్‌గా కావలెను. జీ: 10వేలు - 16వేలు, (రూం+ మీల్స్ సౌకర్యం) ✆ 7097042383/ 7330318573

పల్లవి ఫ్యాబ్రిక్ క్లాత్ స్టోర్‌లో పని చేయుటకు లేడి వర్కర్స్ కావలెను. Add: మాంగల్య షాపింగ్ మాల్, BSNL office ప్రక్కన. Cont: 81211 73112.

జాబ్ ఆఫర్: Shara గ్రూప్ కంపనీకి కొత్త జిల్లాలో పర్మినెంట్ ఉద్యోగాలు. నో ఫీజు. ఫ్రీ రూం. అ: 10th ఆపైన, వ: 18 to 26 సం॥లోపు స్త్రీ/పు. సంప్ర: KNR. Cell: 86863 32214, 97012 67560.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

ప్రముఖ లేడీస్ బ్యూటిపార్లర్‌లో పనిచేయుటకు అనుభవజ్ఞులైన లేడీ బ్యూటీషియన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. (స్త్రీలకు మాత్రమే) Cont: 93951 01930.

TS ఇండస్ట్రియల్‌లో జిల్లాలవారీగా ఉద్యోగాలు బిటెక్ (ME, EEE) డిప్లొమా ఐటి ఆల్ 10th, ఇంటర్, డిగ్రీ. వ: 30 లోపు, జీ: 10 to 15 వేలు, రూ+ భో. సౌకర్యం. అర్హత కల్గినవారు మీ పూర్తి అడ్రస్‌ను SMS మాత్రమే చేయగలరు. ✆ 98483 48684.

వాచ్‌మెన్ & కారు డ్రైవర్ ఆఫీసులో పనిచేయుటకు కావలెను. మంచి జీతం+ ఉచిత భోజన వసతి. హైదరాబాద్ Ph No: 9849145533

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ఇన్‌ఛార్జీలు, కావలెను. జీతం:16,000, OT కలదు. రూం+ భోజనం ఫ్రీ. Cell: 81253 05238.

FA Capital Gic నందు పనిచేయుటకు పార్ట్‌టైమ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన కమీషన్ ఇవ్వబడును. ✆ 99080 98305.

ప్రముఖ కోచింగ్ విద్యాసంస్థలో పనిచేయుటకు ఆఫీస్‌బాయ్ (1), DTP ఆపరేటర్ (1), Female రిసెప్షనిస్ట్ వెంటనే కావలెను. సంప్ర॥ 70750 54673.

సంగీత అల్బమ్ డిజైనింగ్ నందు పనిచేయుటకు ఫోటోషాప్ డిజైనింగ్ వర్కర్స్ ఫ్రెషర్స్/ అనుభవం గల వారు కావలెను. హెడ్‌పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కరీంనగర్. Cell: 98666 25726.

ఆదర్శ TVS షోరూం: జగిత్యాల, సిరిసిల్ల, హుజురాబాద్, హుస్నాబాద్ ఏరియాలలో పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆయా పరిసర ప్రాంతాలలో నివసించే అభ్యర్థులు మాత్రమే బయోడేటాతో సంప్రదించగలరు. ఆదర్శ TVS షోరూం, బైపాస్ రోడ్, ఆటోనగర్, కరీంనగర్. ✆ 73867 97657.

మా హాస్పిటల్ నందు పనిచేయుటకు వార్డ్‌బాయ్స్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. నేరుగా సంప్రదించండి. సూర్యనర్సింగ్ హోం CVRN రోడ్, కరీంనగర్.

ప్రగతి టూవీల్లర్ పార్కింగ్ కరీంనగర్ బస్టాండ్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. సెల్: 99665 10033.

KNR బావ్‌పేట, సుల్తాన్‌బాద్, తిమ్మాపూర్‌లో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను. జీతం: 7,500-9,000, ఫ్రీ రూం+ భోజనం. అర్హత 5th to డిగ్రీ PRM సెక్యూరిటి KNR. Cell: 96405 82975, 95539 11557.

కరీంనగర్, పెద్దపల్లి ఏరియాలో గల ప్రముఖ కంపెనీ యందు పనిచేయుటకు R.C.P, సె॥గా, సూ॥వై॥, I.T.I లేబర్స్ వెంటనే కావలెను. Cont: 95052 89686, 91218 34769.

మానసరెడ్డి వివాహ పరిచయ వేదిక KNR అన్ని కులాలు, మతాల వారికి పెండ్లి సంబంధం కుదిరించే ఏకైక వేదికకు ఒక (Lady Receptionist) కావలెను. సంప్ర॥ 77804 66054, 99895 58803.

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్+ ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. 7799893899

FACULTY / TEACHERS

Wanted English speaking Teachers for High School Biological Science, English and EVS Primary Teachers & PET also. Contact: 83286 75774 Karimnagar.

Wanted Faculty High School IIT Maths, Chemistry & Primary English for a reputed School at KNR Town. Cont: 82970 27070.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

To Book your Classified Advertisements
GST 5% Applicable
Please Call:
✆: 99590 97631
80087 09949
80087 09947



ర్యాలీగా వస్తున్న భాజపా కార్యకర్తలు, నాయకులు



గేటు దూకి లోపలికి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న కార్యకర్తలు

బల్దియా ముట్టడిలో ఉద్రిక్తత

✦ వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని భాజపా ఆందోళన
✦ రాష్ట్ర నేత సంజయ్‌తో పాటు పలువురు నేతల అరెస్టు

కరీంనగర్ కార్పొరేషన్, ముకరంపుర, న్యూస్‌టుడే: అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినాయక నవరాత్రుల ఉత్సవాలకు.. నగరపాలక ముందస్తుగా ఏర్పాట్లు చేయకపోవడాన్ని నిరసిస్తూ భాజపా ఆధ్వర్యంలో చేపట్టిన నగరపాలక ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. మంగళవారం ఉదయం నగరంలోని బస్సుస్టాండ్ ప్రాంగణ ఆవరణ నుంచి ర్యాలీగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు నగరపాలక కార్యాలయానికి చేరుకున్నారు. ప్రధాన ద్వారం అప్పటికే పోలీసులు మూసివేయడంతో లోపలికి అనుమతించాలని, కార్యాలయం ఎదురుగా నిరసన చేపడుతామని పేర్కొన్నప్పటికీ అనుమతించకపోవడంతో పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. పలువురు నేతలు గేటు దూకి లోపలికి ప్రవేశించడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గేటు ముందు బైఠాయించారు. కమిషనర్ వచ్చి నగరంలో ఎప్పటిలోగా పనులు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేయడంతో ఈఈ మోహన్‌కుమార్ అక్కడికి చేరుకొని సముదాయించే ప్రయత్నం చేశారు. టెండర్లు నిర్వహించామని వెంటనే పనులు ప్రారంభమయ్యాయని తెలపడంతో ఎక్కడా పనులు ప్రారంభించలేదని చరవాణిల ద్వారా తీసుకొచ్చిన ఫోటోలను చూపించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల పట్ల ఏటా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆందోళన చేస్తే తప్ప ఏర్పాట్లు ప్రారంభించడం లేదన్నారు. వినాయకచవితి అనుకోకుండా వచ్చిన పండుగ కాదని.. కేవలం నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు చేస్తున్నారని మండిపడ్డారు. వినాయకులను కొనుగోలు చేసిన తర్వాత మండపాలకు వెళ్లడానికే కష్టంగా ఉందని, ఎక్కడి గుంతలు అక్కడే ఉన్నాయని, విద్యుత్తు తీగలు, చెట్లు అడ్డంగా ఉన్నాయని వివరించారు. ఈ విషయంలో 15రోజుల కిందటే విజ్ఞప్తి చేసినా, ఇప్పటికీ టెండర్ల ప్రక్రియ పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. అధికారులు ఎవరి కోసం పని



ధర్నా చేస్తున్న నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

చేస్తున్నారని, మెజార్టీ ప్రజలు జరుపుకునే పండుగలపై నిర్లక్ష్యమెందుకని ప్రశ్నించారు. గతేడాది నీళ్లు లేక కెనాల్ దగ్గర నిమజ్జనం చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఈసారి నిమజ్జనానికి నీళ్లు లేకపోతే కలెక్టరేట్, నగరపాలకలో వినాయకులను నిమజ్జనం చేస్తామన్నారు. ప్రశాంత వాతావారణంలో పండుగ జరుపుకోవాలని తాము భావిస్తే.. శాంతిభద్రతకు విఘాతం కలిగించేలా అధికారులు వ్యవహరిస్తున్నారని, దీనికి వారే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించాలని కోరితే కమిషనర్ ఉండరు.. పండుగ మూడు రోజులు ఉండగా ఏ విధంగా ఏర్పాట్లు చేస్తారో చెప్పాలని నిలదీశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నగర అధ్యక్షుడు భేతి మహేందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి ప్రవీణ్‌రావు, నాయకులు దుబాల శ్రీనివాస్, బండ రమణారెడ్డి, కచ్చు రవి, దుర్శేటి సంపత్, రామరాజు, రమేశ్, శివరాజ్, శ్రీనివాస్, బండ అనిత, ఎస్.యశోద, పి.సుజాత, తిరుపతి, లడ్డు ముందాడ తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ గేటు ముందే బైఠాయించిన భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్‌తో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. వీరిని పోలీసు శిక్షణ కేంద్రానికి తరలించి వ్యక్తిగత పూచీకత్తుపై విడిచి పెట్టారు.

ఎన్టీపీసీ ప్రాజెక్టు విజేత నిర్విరామచక్ర నాణ్యత మండలి

జ్యోతినగర్, న్యూస్‌టుడే: రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టు స్థాయి నాణ్యత మండళ్ల సదస్సులో విజేతగా ఎంజీఆర్ ఇంధన యాజమాన్య విభాగానికి చెందిన నిర్విరామచక్ర మండలి నిలిచింది. 18వ ప్రాజెక్టు స్థాయి నాణ్యత సంఘాల సదస్సును రెండు రోజులుగా ఎన్టీపీసీ టీటీఎస్‌లోని ఉద్యోగ వికాస కేంద్రంలో నిర్వహించారు. నాణ్యత మండళ్లు తమ ప్రతిభను పవర్‌పాయింట్ ద్వారా వివరించాయి. పని స్థలంలో తాము తీసుకుంటున్న చర్యలను నాణ్యత ప్రదర్శించాయి. నిర్విరామచక్ర మండలి సభ్యులు పని స్థలంలో వాల్వు మరమ్మతుకు సొంతంగా చర్యలు తీసుకున్నారు. వీరు చేపట్టిన తాజా పని విధానాన్ని పవర్‌పాయింట్ ద్వారా ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. దీనికిగాను మొదటి బహుమతిని సాధించారు. ఆపరేషన్ విభాగానికి చెందిన దక్షత, రసాయన విభాగానికి చెందిన కెమ్‌స్టార్ నాణ్యత మండళ్లు రెండు, మూడు స్థానాలను దక్కించుకున్నాయి. అదేవిధంగా సీఅండ్ఐ విభాగానికి చెందిన ఇన్నోవేటివ్, విజన్(హెచ్‌ఆర్), పవర్(ఎలక్ట్రికల్) నాణ్యత మండళ్లు ప్రోత్సాహ స్థానాలను పొందాయి. విజేతలకు కొత్త ప్రాజెక్టు జీఎం ఎంఎన్.ప్రసాద్ బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజినెస్ ఎక్సలెన్స్ అధికారుల కృషితో రామగుండం సంస్థలో 24 నాణ్యత మండళ్ల ద్వారా నాణ్యమైన విద్యుత్తు ఉత్పత్తి సాధిస్తున్నట్లు తెలిపారు. సంస్థకు లాభాలను తెస్తున్న నాణ్యత మండళ్ల పనితీరును ఆయన అభినందించారు. సదస్సు న్యాయనిర్ణేతలుగా హైదరాబాద్ చాప్టర్ క్యూసీఎఫ్ఐ ప్రతినిధి నారాయణ స్వామి, ఉషా ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధి పీఎస్ఎస్.హన్మంతరావు వ్యవహరించారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో రామగుండం జీఎంలు రవీంద్ర, బాబ్జీ, వైద్యాధికారిణి సస్మితా డ్యాష్, బీఈ విభాగం అధికారులు కామేశ్వర్‌రావు, ఏసుదాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్యారమ్ పోటీల్లో ముగిసిన మూడో రౌండ్

జ్యోతినగర్, న్యూస్‌టుడే: ఎన్టీపీసీ పీటీఎస్‌లో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర సీనియర్ క్యారమ్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు మెన్స్ సింగిల్స్ విభాగంలో మూడో రౌండ్ పూర్తయింది. 4వ రౌండ్‌లో 80 మంది క్రీడాకారులు తలపడుతున్నారు. బుధవారం ఉదయం ప్రీక్వార్టర్ ఫైనల్ పోటీలు జరుగనున్నట్లు రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ అధ్యక్షులు హరనాథ్ తెలిపారు. మెన్స్ డబుల్స్ పోటీలో మొదటి రౌండ్ మాత్రమే పూర్తయింది. రెండో రౌండ్‌కు క్రీడాకారులు సిద్ధమయ్యారని తెలిపారు. ఉమెన్స్ సింగిల్స్ పోటీలు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా పోటీలు గురువారంతో ముగియనున్నాయి.

పర్యవేక్షణ కొరవడి పెడదోవ!

నిందితుడి అరెస్టు ✦ రూ.4.51 లక్షల సొత్తు స్వాధీనం

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: తల్లిని చంపిన తండ్రి జైలుకు వెళ్లడం... అండగా ఉండాల్సిన వరుసకు సోదరుడైన వ్యక్తి చితక బాదటం... నా అన్నవారు లేకపోవడంతో ఇంటి నుంచి పరారీ కావడం... పని కోసం ఎక్కడికి వెళ్లినా ఛీత్కారాలు.. ఆకలి నిద్రలు... వెరసి ఆ యువకున్ని నిందితుడిగా మార్చాయి. చిన్న చిన్న చోరీలతో మొదలైన ఆ యువకుడి చోర చరిత్ర గజదొంగ స్థాయికి చేరింది.. ఇళ్లకు వేసిన తాళాలను బద్దలు కొట్టి చోరీలకు పాల్పడుతున్న కేసులో బోడసు మహేష్ (24)ను చొప్పదండి పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి రూ.4.51 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరీంనగర్ సీపీ వి.బి కమలాసన్‌రెడ్డి నిందితుడి అరెస్టు చూపించారు. సీపీ వివరాల ప్రకారం. .. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన బోడసు మహేష్ (24) తల్లిని అతని తండ్రి 2007లో హత్యచేసి జైలుకు వెళ్లాడు. తల్లి హత్యానంతరం నిజామాబాద్ జిల్లాలోని భీంగల్‌కు వెళ్లి బంధువుల ఇంట్లో ఉన్నాడు. అక్కడే ఎనిమిదో తరగతి చదువుకున్నాడు. అనంతరం కులవృత్తిలో చేరారు. పనిలో ఏకాగ్రత్త చూపకపోవడంతో వరుసకు సోదరుడైన వ్యక్తి తీవ్రంగా కొట్టాడు. కుంగిపోయిన మహేష్ సోదరుడి జేబులో ఉన్న రూ.



నిందితుడి అరెస్టు చూపిస్తున్న సీపీ కమలాసన్‌రెడ్డి

వెయ్యి దొంగిలించి కరీంనగర్ చేరుకుని లారీక్లీనర్‌గా పనిచేశాడు. తర్వాత వివిధ హోటళ్లలో పనికోసం ప్రయత్నించాడు. ఎవరూ పని ఇవ్వకపోవడంతో 2016 నుంచి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. దొంగిలించిన వాహనాలపైనే తిరుగుతూ దొంగతనాలు చేయడానికి ఇళ్లను ఎంచుకుని రాత్రి వేళ తాళాలు బద్దలుగొట్టి దొంగతనాలకు పాల్పడ్డాడు. దొంగిలించిన సొత్తును విక్రయించగా వస్తున్న డబ్బులతో అతిగా మద్యం తాగడం, విడుదలైన సినిమాను అదే రోజు ఎంత ఖర్చయినా తొలి ఆటనే చూడటంతో పాటు వ్యభిచారం చేస్తూ జీవితాన్ని జల్సా చేస్తున్నాడు. కరీంనగర్ జిల్లాలో ఏడు జగిత్యాలలో నాలుగు, నిజామాబాద్‌లో మూడు దొంగతనాలకు పాల్పడ్డాడు. చోరీలు జరుగుతున్నందున కరీంనగర్ గ్రామీణ ఏసీపీ వి.తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి చోరీలపై నిఘా ఉంచారు. చోరీ చేసిన సొత్తును అమ్మేందుకు నిందితుడు మహేష్ చొప్పదండికి మంగళవారం రావడంతో పోలీసులకు సమాచారం అందింది. వెంటనే మహేష్‌ను పట్టుకుని అరెస్టు చేశారు. ఠాణాకు తరలించి విచారించగా రూ.4,51,000 విలువగల బంగారు ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మహేష్ అరెస్టు ద్వారా పోలీసులు 14 చోరీలు ఛేదించారు. కరీంనగర్ గ్రామీణ ఏసీపీ వి.తిరుపతి ఆధ్వర్యంలో నిందితుడిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన చొప్పదండి సీఐ సి.హెచ్ రమేష్, ఎస్సై చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు కె.లక్ష్మీపతి, ఎన్.శ్రీనివాస్, జి.కోటేశ్వర్, ఎ.సంతోష్, ప్రదీప్‌లను కమిషనర్ అభినందించి నగదు రివార్డులను అందించారు.

సీసీ కెమేరాల ఏర్పాటుకు 1.5 లక్షలు

చొప్పదండి మండలం ఆర్నకొండలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమేరాల ఏర్పాటు కోసం సర్పంచ్ గంటల అనిత రమణారెడ్డి, ఎంపీటీసీ కోమళ్ల రాజేశ్వరి రాజేశంలు మంగళవారం సీపీ కమలాసన్‌రెడ్డికి రూ.1.5 లక్షల విరాళాన్ని చెక్కు ద్వారా అందించారు. కార్యక్రమంలో గ్రామీణ ఏసీపీ వి.తిరుపతి, చొప్పదండి సీఐ సి.హెచ్. రమేష్, ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

29న జడ్పీ సర్వసభ్య సమావేశం

కరీంనగర్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29న జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి అధికారులు, సభ్యులు హాజరుకావాలని కోరారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: హుజూరాబాద్ మండలం జూపాక గ్రామ పంచాయతీ పరిధిలోని బొత్తలపల్లికి చెందిన రూపురెడ్డి ప్రదీప్‌రెడ్డి (40) అనే రైతు మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టణ సీఐ వి.వి.రమణమూర్తి తెలిపారు. ప్రదీప్‌రెడ్డి వ్యవసాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అప్పుల బాధ, వ్యక్తిగత సమస్యలు తాళలేక ఇంట్లోనే ఉరేసుకున్నట్లు చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్థులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని మామ సుంకరి ప్రభాకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.



మృతి చెందిన ప్రదీప్‌రెడ్డి

నిబంధనలకు విరుద్ధంగా తరలింపు

20 ఆవులు, 12 కోడెలతో వెళ్తున్న వాహనం పట్టివేత

వెల్గటూరు, న్యూస్‌టుడే: వెల్గటూరు మండలం రాజారాంపల్లి వద్ద మంగళవారం తెల్లవారుజామున ఆవులు, కోడెలను తరలిస్తున్న డీసీఎం వ్యానును ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. నిబంధనల ప్రకారం ఒక వాహనంలో ఎనిమిదికి మించి పశువులను తరలించకూడదు. ఇందుకు విరుద్ధంగా ఒకే వాహనంలో 20 ఆవులు, 12 కోడెలను తరలిస్తున్నారు. వాటిని స్వాధీనం చేసుకుని వెల్గటూరు ఠాణాకు తరలించారు. వీటిని ఠాణా ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో వదిలిపెట్టారు. జిల్లా ఎస్పీ అనంతశర్మ సూచనల మేరకు పశువులను తాటిపెల్లి గోసంరక్షణశాలకు తరలించారు. మొత్తం 32 పశువులను నాలుగు డీసీఎం వ్యాన్లలో తరలించారు. అయితే వాటిని వాహనాల్లో ఎక్కించేందుకు పోలీసులు నానా తంటాలు పడాల్సి వచ్చింది. ఠాణా లోపల పోలీసులను పరుగులు పెట్టించాయి. ఎట్టకేలకు అన్నింటిని సురక్షితంగా వాహనంలోకి ఎక్కించి గోశాలకు తరలించారు. ఇవి గొల్లపల్లి మండలం చిల్వాకోడూరుకు చెందిన వ్యక్తులు తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గోవులు, కోడెలు

హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యాన మహోత్సవం

జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉద్యాన మహోత్సవం ఈనెల 27 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో నిర్వహించే ఉద్యాన పంటల ప్రదర్శనలో రాష్ట్రంలోని అన్నిజిల్లాల నుంచి రైతులు పండించిన పంట ఉత్పత్తుల్లో మేలైన నమూనాలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కూరగాయలు, పండ్లు, పూలు, పసుపు, మిరప తదితర అన్నిరకాల పంటలతో పాటుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శనలను ఆయా కంపెనీలు నిర్వహిస్తాయి. నిర్దేశిత తేదీల్లో జిల్లాలనుంచి రైతులను తీసుకెళ్లనుండగా ఈనెల 29న జగిత్యాల జిల్లా నుంచి రైతులకు ప్రదర్శనకు తీసుకెళ్లనున్నట్లు జిల్లా ఉద్యానశాఖ అధికారి ప్రతాప్‌సింగ్ తెలిపారు.

వైద్యాధికారులకు నాన్ బెయిలబుల్ వారెంట్లు

కరీంనగర్ న్యాయవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా ఫోరం గతంలో ఇచ్చిన తీర్పును అమలు చేయనందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారికి, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు, వైద్యుడు కృష్ణమూర్తికి జిల్లా ఫోరం నాన్ బెయిలబుల్ వారంట్లు జారీ చేసింది. ఫిర్యాది వివరాల ప్రకారం.. కాటారం మండలం దామరకుంటకు చెందిన తోటపల్లి మంజుల (25)కు ఇద్దరు సంతానం.. కూలి చేస్తూ జీవిస్తోంది. భర్త ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కుటుంబంపై ఆర్థిక భారం పడవద్దని 2006 జనవరి 15న ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకుంది. అయితే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స విఫలమై మరలా గర్భం దాల్చటంతో విచ్ఛిన్నం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు కృష్ణమూర్తిని సంప్రదించగా రక్త హీనత కారణంగా శస్త్ర చికిత్స చేయలేదు. 2007 సెప్టెంబరు 12న ఆడశిశువు జన్మించగా, కూలి డబ్బులతో పాలు కొనలేక, బాలికను పోషించలేక ఇబ్బందులెదురయ్యాయి. దీంతో మంజుల బాలిక పోషణార్థం జిల్లా ఫోరంను ఆశ్రయించి ఆసుపత్రి వైద్యుడు కృష్ణమూర్తి, సూపరింటెండెంట్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిపై రూ.10 లక్షలు చెల్లించాలని ఫిర్యాదు చేసింది. ఇరు వర్గాలను విచారించిన జిల్లా ఫోరం 2015 ఆగస్టు 27న ప్రతివాదులైన వైద్య ఆరోగ్యాధికారులు పరిహారంగా రూ.6 లక్షలు, ఖర్చుల కింద రూ.50 వేలు 30 రోజుల్లోగా చెల్లించాలని లేనిచో 12 శాతం వడ్డీతో చెల్లించాలని, చెల్లించిన డబ్బును ఆడ శిశువుకు మెజారిటీ వచ్చే వరకు బ్యాంకులో డిపాజిట్ చేసి, వడ్డీని శిశువు ఖర్చులకు ఉపయోగించాలని తీర్పు చెప్పింది. ఫోరం తీర్పు కాకపోవడంతో మంజుల గతంలో ఫోరం ఇచ్చిన తీర్పు మేరకు పరిహారాన్ని వడ్డీతో లెక్కించి రూ.12,30,000 చెల్లించాలని మరలా జిల్లా ఫోరంను ఆశ్రయించగా నోటీసులు జారీ అయ్యాయి. నోటీసులు తీసుకున్న వైద్యుడు కృష్ణమూర్తి, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డబ్బులు జమ చేయక పలుమార్లు సమయం తీసుకోవడంతో ఫోరం వారికి నాన్ బెయిలబుల్ వారంట్లు జారీ చేస్తూ కేసును సెప్టెంబరు 13కు వాయిదా వేసింది.

బాలసదనం నుంచి ఇద్దరు బాలికల పరారీ

కరీంనగర్ (మంకమ్మతోట), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని బాలసదనం నుంచి సోమవారం అర్ధరాత్రి ఇద్దరు బాలికలు తప్పించుకొని పారిపోయారు. సోమవారం రాత్రి వరకు అందరితో పాటు ఉన్న ఆ బాలికలు మంగళవారం తెల్లారే సరికి కనిపించకుండా పోయారు. పలు కారణాల వల్ల న్యాయస్థానం సూచనల మేరకు బాలసదనంలో ఆ ఇద్దరు బాలికలకు తాత్కాలిక నివాసం కల్పించారు. రెండు నెలల కిందట వేర్వేరు కారణాల వల్ల బాలసదనంలో చేరిన వారు, ఒకేసారి తప్పించుకుపోవడానికి గల కారణాలు అంతు చిక్కడం లేదు. బాలికలు తప్పించుకున్నట్లు రెండో ఠాణాలో బాలసదనం అధికారులు ఫిర్యాదు చేశారు. బాలికల చరవాణిల ఆధారంగా వారు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. వారిని పట్టుకొని, తిరిగి తీసుకురావడానికి మన జిల్లా పోలీసులు ఆర్మూర్‌కు వెళ్లారు. బాలసదనంలో పూర్తిస్థాయి నైట్ వాచ్‌మెన్ లేకపోవడం, పర్యవేక్షణ కొరవడడం కారణంగా బాలికలు తప్పించుకు పోతున్నారనే వాదన కూడా ఉంది. గత రెండేళ్లలో బాలికలు తప్పించుకుపోవడం ఇది మూడోసారి. దీనిపై జిల్లా మహిళా, పిల్లల, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి ఎం.శారదను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, బాలికల ఆచూకి తెలిసింది, వారిని తీసుకురావడానికి జిల్లా పోలీసులు ఆర్మూర్ వెళ్లారన్నారు. పారిపోయిన బాలికలు ప్రేమ, పెళ్లి వ్యవహారాలు, మేజర్ కాకపోవడం వంటి కారణాల వల్ల న్యాయస్థానం సూచన మేరకు తాత్కాలిక నివాసానికి వచ్చారన్నారు. బాలసదనంలో శాశ్వత నివాసముంటున్న బాలికల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు.

పచ్చదనానికి ప్రేరణ

● హరిత మిత్రుల ప్రత్యేక శ్రద్ధ

● సామాజిక కార్యక్రమాలతో గుర్తింపు



వనభారతి-జనహారతి ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న యూత్ సభ్యులు (దాచిన చిత్రం)

మొక్కలు నాటి వాటి పరిరక్షణకు కోరుట్ల ప్రేరణ యూత్ సభ్యులు. ఫలితంగా మొక్కలు వృక్షాలుగా మారి పట్టణంలో పచ్చదనం పంచుతున్నాయి. నాటిన ప్రతి మొక్కకు ట్రీగార్డులను ఏర్పాటు చేసి పరిరక్షిస్తున్నారు. పట్టణ కాలనీల్లో వీరు నాటిన మొక్కలు వృక్షాలుగా మారి ఆహ్లాదాన్ని పంచడమే కాకుండా పలు వీధులు పచ్చద నంతో కళకళలాడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ, మొక్కల పచ్చదనానికి పాటుపడుతున్న కోరుట్ల పట్టణ ప్రేరణ యూత్‌పై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

కోరుట్ల పట్టణం, న్యూస్‌టుడే

కోరుట్ల పట్టణంలో 2012లో 15 మంది సభ్యులతో ప్రేరణ యూత్ సోషల్ ఆర్గనైజేషన్ యువజన సంఘాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి పర్యావరణ పరిరక్షణ, ఎయిడ్స్ నిర్మూలన, వివేకానంద జయంతి, ఉత్తమ విద్యార్థులు, ఉద్యోగులకు సత్కారం, ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన అనిశా కరీంనగర్ డీఎస్పీ తాళ్లపెల్లి సుదర్శన్‌గౌడ్‌కు సన్మానం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తుంటారు. ఇందులో ముఖ్యంగా మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

పర్యావరణ దినోత్సవం నిర్వహణ

ఏటా జూన్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో రహదారులకు ఇరువైపులా మొక్కలను నాటుతూ ఇతరుల చేత నాటింప జేసి సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. పట్టణంలోని జాతీయరహదారి వెంబడి పలు ప్రాంతాల్లో మొక్కలను నాటారు. 2012 ఆగష్టు 7న అప్పటి జిల్లా పాలనాధికారి స్మితాసబర్వాల్ చేతుల మీదుగా మొక్కలను నాటారు. 2013 జూన్ 5న అప్పటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా పాలనాధికారి స్మితా సబర్వాల్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. 2013 సెప్టెంబరు 11న పర్యావరణానికి హాని కల్గించే ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని చెబుతూ ప్రత్యేక స్టిక్కర్లను రూపొందించి అప్పటి మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. 2014 జూన్, 5న పర్యావరణ దినోత్సవాన్ని జరిపి అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌గౌడ్ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. 2015 జూన్ 5న పర్యావరణ దినాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి చేతుల మీదుగా మనిషికో మొక్క-పర్యావరణానికి రక్ష అనే స్టిక్కర్లను ఆవిష్కరింపజేశారు.



స్మితా సబర్వాల్ నాటిన మొక్క ..ప్రస్తుత పరిస్థితి

వనభారతి-జనహారతి ఆధ్వర్యంలో:

'ఈనాడు-ఈటీవీ' ప్రారంభించిన వనభారతి-జనహారతి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రథమంగా కోరుట్ల పట్టణంలో యూత్ సభ్యులు చేపట్టారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి సంరక్షించారు. 2016 ఆగస్టు 5న హరిత హారం సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులతో పచ్చదనం ర్యాలీని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేతుల మీదుగా ప్రారంభించి పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం జరిపారు.

ఇతర అవగాహన కార్యక్రమాలు

డిసెంబరు-1 ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీలు, ఎయిడ్స్ లోగోతో రెడ్ రిబ్బన్ ప్రదర్శనలు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. వివేకానంద జయంతి సందర్భంగా ఉత్తమ విద్యార్థులు, ఉద్యోగులకు సన్మానం, రంగవల్లి, సాంస్కృతిక కార్యక్రమాలు. సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, బతుకమ్మ పండుగ ఉత్సవాల నిర్వహణ. పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సచ్ఛీలురను , నేర చరిత్ర లేని అభ్యర్థులను ఎన్నుకోవాలని అవగాహన పరిచి గోడలపై రాతలు, కరపత్రాలతో ఓటర్లను చైతన్య పరిచారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు ఓటరుగా నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు, వర్షపు నీటిని వృథా చేయకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని 'ఈనాడు-ఈటీవీ' చేపట్టిన ' సుజలాం-సుఫలాం' స్ఫూర్తితో ఇంకుడు గుంతల నిర్మాణంతో పాటు అవగాహనకు కృషి చేశారు. ఇవే కాకుండా పట్టణంలో ప్రజా సమస్యలపై సకాలంలో స్పందిస్తూ అధికారులను మేల్కొనేలా చేస్తున్నారు. ప్రజా హిత కార్యక్రమాలు చేపడుతూ గుర్తింపు పొందున్నారు.



మొక్కలు నాటుతున్న పాలనాధికారి స్మితాసబర్వాల్(పాత చిత్రం)

పచ్చదనానికి కృషి చేస్తాం: తిరునగరి రమణ, వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రేరణ యూత్



యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని వీధుల్లో మొక్కలు నాటి పచ్చదనానికి కృషి చేస్తాం. ప్రజల ప్రోత్సాహంతో మొక్కలను నాటి సంరక్షిస్తున్నాం. మొక్కల పెంపకమే ధ్యేయంగా దాతల సాయంతో ట్రీగార్డులను ఏర్పాటు చేస్తున్నాం. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడమే మా లక్ష్యం. దుకాణాలు, ఇళ్ల ముందు స్వచ్ఛందంగా మొక్కలు నాటేందుకు అవగాహన కల్పిస్తాం. ప్రభుత్వ అధికారుల సూచనలు తీసుకుని ముందుకు వెళ్తాం.

విగ్రహాల తయారీలో తెలంగాణకే తలమానికం

కోరుట్లలో కుటీర పరిశ్రమలు



తరులుతున్న భారీ విగ్రహం

కోరుట్లలో వినాయక విగ్రహాల తయారీ తెలంగాణకే తలమానికంగా నిలుస్తోంది. ఇక్కడ వినాయక విగ్రహాలు ఇతర జిల్లాల నుంచి వచ్చి కొనుగోలు చేస్తుంటారు. రెండు అడుగుల నుంచి 16 అడుగుల వరకు భారీ విగ్రహాలు ఇక్కడి కళాకారులు చేతిలో రూపుదిద్దుకుంటున్నాయి. నచ్చిన ఆకృతిలో కావలసి విగ్రహాన్ని కొనుగోలుదారులు ఆర్డర్ ఇచ్చి తయారు చేయించుకుంటున్నారు. ఏటా కోరుట్లలో 20 వేలకు పైగా విగ్రహాలు తయారవుతున్నాయి.



ఎడ్లు, నాగలితో రైతు వినాయకుడు

కోరుట్ల, న్యూస్‌టుడే

ఇతర చోట్ల వినాయక చవితికి మూడు నాలుగు నెలల ముందునుంచి విగ్రహాలను తయారు చేస్తుండగా కోరుట్లలో మాత్రం ఏడాదిగా విగ్రహాలను తయారు చేస్తూ కుటీర పరిశ్రమగా తయారైంది. సుమారు 20 తయారీ కేంద్రాలు జాతీయ రహదారి వెంబడి దర్శనమిస్తుంటాయి. భారీ విగ్రహాల తయారీకి గతంలో కొనుగోలుదారులు హైదరాబాద్ వెళుతుండగా అక్కడి నుంచి తీసుకురావడం ప్రయాసగా మారేది. కోరుట్లలోనే భారీ వినాయక విగ్రహాలు లభ్యం కావడంతో కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ నుంచి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. రూ.1000 నుంచి రూ.60 వేల వరకు వినాయక విగ్రహాలను విక్రయిస్తున్నారు. ఇక్కడి కళాకారులు ప్రస్తుతం ఇతర జిల్లాలకు వెళ్లి వినాయక విగ్రహాలను సైతం తయారు చేసి ఉపాధి పొందుతున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి ముడి సరుకు దిగుమతి

వినాయక విగ్రహాల తయారీకి ఇతర రాష్ట్రాల నుంచి ముడి సరుకులను దిగుమతి చేసుకుంటున్నారు. విగ్రహాల తయారీలో ప్రధానంగా ఉపయోగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను రాజస్థాన్ నుంచి, మట్టిని ముంబయి, రబ్బర్‌ను అహ్మదాబాద్, కొబ్బరిపీచును తమిళనాడు, రంగులను పుణే నుంచి దిగుమతి చేసుకొని విగ్రహాలను అందంగా తయారు చేస్తున్నారు.

వెయ్యిమందికి ఉపాధి

కోరుట్లలో ఇరువై వినాయక విగ్రహాల తయారీ కేంద్రాల్లో వెయ్యి మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. వినాయక చవితికి రెండు నెలలు ముందు హమాలీలు, విగ్రహాల తయారీకి వ్యానులు వినయోగించడంతో డ్రైవర్లకు ఉపాధి కలుగుతుంది.

వివిధ రూపాల్లో విగ్రహాల తయారీ

వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. సామాజిక స్పృహ, రామాయణ ఇతివృత్తం, కులవృత్తులు, ఇటీవల విడుదలైన బాహుబలి సినిమాకు చెందిన రూపాల్లో వినాయక విగ్రహాలను తయారు చేశారు.

కుటీర పరిశ్రమగా గుర్తించాలి
కత్రాజి నాగరాజు, కళాకారుడు

ముడి సరుకుల ధర అధికంగా పెరగడంతో పెట్టుబడి అధికమవుతోంది. ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న మాకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువైంది. అన్ని రకాల పన్నులు వేయడంతో విగ్రహాల తయారీని కొందరు మానుకుంటున్నారు. ప్రభుత్వం విగ్రహాల తయారీని కుటీర పరిశ్రమగా గుర్తించి రాయితీ రుణాలు ఇప్పించి ఆదుకోవాలి.



ఉయ్యాల లూగుతున్న వినాయకుడు

విస్తరించనున్న రహదారులు... వీడనున్న ట్రాఫిక్ సమస్యలు



గాజులపేట రోడ్డులో నిర్ణీత హద్దు మేర తొలగించిన భవనాలు

మెట్‌పల్లి, న్యూస్‌టుడే

మాస్టర్ ప్లాన్ అమల్లో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని ప్రధాన రహదారుల విస్తరణకు పుర పాలక వర్గం శ్రీకారం చుట్టింది. పట్టణ సుందరీకరణలో భాగంగా పురలోని నాలుగు రహదారులను విస్తరించి డివైడర్లు, లైటింగ్, పూల మొక్కలతో అందంగా తీర్చిదిద్దేందుకు. రూ.11.05 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదించారు. రహదారుల హద్దులను నిర్ణయించి విస్తరించే కార్యక్రమాలు చేపట్టారు. రోడ్ల అభివృద్ధి వల్ల ప్రస్తుత రహదారులు 80 నుంచి 100 అడుగుల వరకు విస్తరించనున్నాయి. విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండడంతో రహదారుల అభివృద్ధి మరో ఏడాది పాటు పట్టవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ రహదారిపై నాలుగు కూడళ్లను ఏర్పాటు చేయనున్నారు. రహదారుల విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ ఇబ్బందులు తొలగుతాయి.

విస్తరణకు నాలుగు రహదారుల ఎంపిక

నిజామాబాద్-జగదల్‌పూర్ జాతీయ రహదారి మెట్‌పల్లి పట్టణం మధ్య నుంచి వెళ్తుంది. వాహనాల రాకపోకలు అధికంగా ఉండడం, ద్విచక్రవాహనాలు కార్లు, లారీలు రోడ్డుపై నిలుపుతుండడం, వ్యాపారులు రోడ్డును ఆక్రమించుకొని షెడ్లు వేసుకోవడం, ఆటో, కారు స్టాండులు సైతం రహదారి పక్కనే ఉండడంవల్ల తరుచూ ట్రాఫిక్ అంతరాయాలు, ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. ఈ నేపథ్యంలో అయ్యప్ప ఆలయం నుంచి ఏకలవ్యనగర్ వరకు జాతీయ రహదారిని విస్తరించనున్నారు. ప్రస్తుత డివైడర్లను తొలగించి మళ్లీ కొత్తగా నిర్మించి మధ్యలో పూల మొక్కలు నాటి, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి రోడ్డును అందంగా తీర్చిదిద్దనున్నారు. ఇటీవల పుర కమిషనర్ నర్సయ్య నేతృత్వంలో పుర సిబ్బంది జాతీయ రహదారిని ఆక్రమించుకొని ఏర్పాటుకు చేసుకున్న షెడ్డులను తొలగించారు. రోడ్డు పక్కన నివసిస్తున్న సిక్కుల షెడ్డులను తొలగించగా వారికి సబ్ కలెక్టర్ ముషారఫ్‌అలీ పట్టణ గృహనిర్మాణ కాలనీలో ఇళ్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించారు.

● పట్టణంలోని శాస్త్రి చౌరస్తా నుంచి గాజులపేటలోని జ్యోతిబాపులె విగ్రహం వరకు ప్రస్తుత రహదారిని ఇరువైపులా 20 అడుగుల వరకు విస్తరించాలని నిర్ణయించారు. విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న యజమానులతో పుర అధ్యక్షురాలు ఉమారాణి, కమిషనర్ నర్సయ్యలు పలు పర్యాయాలు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడంతో నిర్దేశిత హద్దు వరకు ఇళ్లను స్వచ్ఛందంగా తొలగించుకోడానికి ముందుకు వచ్చారు. తొలగింపు పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయ్యాక డివైడర్లు, మురుగు కాలువలు నిర్మిస్తారు.

● శాస్త్రి చౌరస్తా నుంచి వెల్లుల్ల రోడ్డులో పట్టణ శివారు వరకు ప్రస్తుత రోడ్డును వంద (ఇరువైపులా 50) అడగుల వరకు విస్తరించాలని నిర్ణయించారు. ఇటీవల పుర అధ్యక్షురాలు, కమిషనర్, పట్టణ ప్రణాళిక అధికారులు ఇరువైపులా 50 అడుగుల వరకు హద్దులను ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేని పక్షంలో నిర్ణీత హద్దువరకు పొక్లెయిన్ ద్వారా తొలగిస్తానని షాపులు, గృహ యజమానులకు నోటీసులు జారీచేశారు. ● జాతీయ రహదారి నుంచి పురపాలక సంఘానికి వెళ్లే రోడ్డు పక్కన గల చిన్న చిన్న ఆక్రమణలు తొలగించి సింగాపూర్ రైలు వంతెన వరకు రోడ్డును విస్తరించి డివైడర్లను సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ● స్థానిక రాజీవ్ చౌరస్తా నుంచి వేంపేట దారిలోని రైలు వంతెన వరకు రోడ్డును విస్తరిస్తున్నారు. ప్రస్తుతం రహదారి నాలుగు లైన్ల విస్తరణ పనులు జరగుతున్నాయి. రోడ్డు పనులు పూర్తయ్యాక డివైడర్లు, పూల మొక్కలు, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ రోడ్డు పక్కన గల విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపులో జాప్యం జరుగుతోంది. దీంతో రోడ్డు పనులు పూర్తి కావడం లేదు.



వెల్లుల్ల రోడ్డులో తొలగింపునకు హద్దులు నిర్ణయిస్తున్న పుర అధ్యక్షురాలు(దాచిన చిత్రం)

వినాయక నిమజ్జనం వరకు తొలగింపు పనులు పూర్తి చేస్తాం: నర్సయ్య, పుర కమిషనర్



శాస్త్రిచౌరస్తా నుంచి గాజులపేట వరకు గుర్తించిన హద్దు వరకు తొలగింపు పనులు జరుగుతున్నాయి. వినాయక నిమజ్జనం వరకు తొలగింపు పనులు పూర్తి చేస్తాం. నిమజ్జనానికి వినాయక శోభయాత్ర ఇదే రోడ్డు ద్వారా సాగుతుంది. శోభాయాత్రకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రస్తుతం మురుగు కాలువలను తొలగించి తాత్కాలికంగా మురుగుకాలువలను నిర్మిస్తాం. వెల్లుల్ల రోడ్డులో హద్దులు గుర్తించే పనులు జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరకు గల ఆక్రమణలు తొలగించాల్సి ఉంది..

శతకొట్టిన జానపదం

● వంద మంది వంద నిమిషాల నృత్యం

● వండర్ బుక్ ఆఫ్ రికార్డులో కళాకారుల ప్రదర్శన

తలపై బోనాలతో కళాకారిణుల నృత్యం





జానపద నృత్యం చేస్తున్న చిన్నారి



చిన్నారి నృత్య ప్రదర్శన

గోదావరిఖని-రాంమందిర్ ఏరియా, న్యూస్‌టుడే: వంద నిమిషాల పాటు వంద మంది కళాకారులు వివిధ రూపాల్లో ప్రదర్శనలు.. ఒకే వేదికపై ఒక్కో కళారూపం.. నిరంతరాయంగా సాగిన ప్రదర్శనలు వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్నాయి. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖని ఆర్.కె.గార్డెన్స్‌లో తెలంగాణ జానపద కళా ఉత్సవం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాకారులు వివిధ ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు. జానపద, బంజార, గుస్సాడి, కోలాట బృందాలతో పాటు పోతరాజులు, వీరభద్రుల వేషధారణల్లో ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని రామగుండం పోలీసు కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జానపద కళలకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. జానపద కళా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రామగుండం ప్రాంతానికి చెందిన వివిధ కళాకారుల బృందాలు పాల్గొన్న ప్రదర్శనలో వంద నిమిషాల పాటు ఎక్కడా ఆగకుండా ఒక్కో బృందం ఒక్కో ప్రదర్శన ఇస్తూ ఉత్సాహంగా సాగింది. సర్వేష్ డ్యాన్స్ ఇనిస్టిట్యూట్, గాజుల రమేశ్ కళాజ్యోతి, శ్రీరామదూత్, దుర్గమయూరి, శ్రీరామ జాగృతి, లక్ష్మీగణపతి, సిద్ధివినాయక, అశోక్ కళా బృందాలు పాల్గొని ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు ఇచ్చాయి. వంద నిమిషాల పాటు ఎక్కడా ఆగకుండా వేదికపైకి ఒకరి తర్వాత ఒక బృందం చేరుకుని ప్రదర్శనలు ఇవ్వడంతో వండర్ బుక్ ఆఫ్ రికార్డు సమన్వయకర్త జ్యోతి రికార్డు బుక్‌లో నమోదు చేసుకున్నారు. తెలంగాణ జానపద కళా ఉత్సవం నిర్వాహకులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రామగుండం నగరమేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్లు మారుతి, టి.గోపాల్ రావు, ఉమాదేవి, రజిత, సుజాత, విజయ, స్టాలిన్‌గౌడ్, జనగామ నర్సయ్య, కోఆప్షన్ సభ్యులు బుచ్చిరెడ్డి, ఐకాస నాయకులు జె.వి.రాజు, వివిధ సంఘాల ప్రతినిదులు దయానంద్‌గాంధీ, విజయ్‌కుమార్, గౌతం, వెంకటి, రాజేశ్, శంకర్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శనల అనంతరం వండర్ బుక్ ఆఫ్ రికార్డు సమన్వయకర్త జ్యోతి రికార్డులో నమోదు చేసుకున్న పత్రాన్ని నిర్వాహకులు చందర్‌కు అందజేశారు.



వండర్ బుక్ ఆఫ్ రికార్డు పత్రాన్ని సమన్వయ కర్త జ్యోతి నుంచి అందుకుంటున్న చందర్



కోలాట బృందం నృత్య ప్రదర్శన



ఆలయ ఆవరణలో భక్తుల రద్దీ

కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల, న్యూస్‌టుడే: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో సందడిగా మారింది. ప్రత్యేక, ఉచిత దర్శనాల కోసం భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. బేతాళస్వామి గుడి వద్ద కూడా భక్తుల రద్దీ కనిపించింది. భక్తుల కోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.



ఆలయంలో క్యూలైన్‌లో వేచిఉన్న భక్తులు

హరితహారం వేగం పెంచాలి

రాష్ట్ర కార్యదర్శి రజత్‌కుమార్

జగిత్యాల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన హరితహారంలో వేగం పెంచి లక్ష్యం సాధించాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్రసాంకేతిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రజత్‌కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌తో దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రహదారులకు ఇరువైపులా భారీగా మొక్కలు నాటాలని ఇప్పటికే 700 కిలోమీటర్ల మేర లక్ష్యం నెరవేర్చామన్నారు. అటవీ, ఆబ్కారీ, వ్యవసాయ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్రంలో ఇప్పటి వరకు 56 శాతం మొక్కలు నాటే లక్ష్యం నెరవేరిందని రజత్‌కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ... జిల్లాలో వర్షాభావం వల్ల కొంత జాప్యం జరిగినప్పటికీ సెప్టెంబర్ 15లోగా లక్ష్యం సాధించామన్నారు. జిల్లాలో ఉపాధి హామీ కూలీలకు రూ. 5.98 కోట్ల బకాయిలు విడుదల చేయాలని కోరారు. జిల్లాలో 40,756 మంది హరితరక్షణ దళం సభ్యులున్నారని అందరి భాగస్వామ్యం చేసి కార్యక్రమం విజయవంతం చేస్తామన్నారు. డీఆర్డీఏ పీడీ అరుణశ్రీ, డీఎఫ్‌వో రమేష్, అబ్కారి సూపరింటెండెంట్ శ్రీధర్, ఏపీడీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

యువకుడి బలవన్మరణం

మల్యాల, న్యూస్‌టుడే: మల్యాల మండల కేంద్రంలోని కొత్తపేట ప్రాంతానికి చెందిన డిగ్రీ విద్యార్థి గడ్డం జలందర్‌రెడ్డి(28) అనే యువకుడు పశువుల కొట్టంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. జలందర్‌రెడ్డి ఇంటి పక్కన ఉన్న మల్లేశం కుటుంబసభ్యులతో గొడవ జరగడంతో వారు ఆయనపై మల్యాల ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసును బయటే పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించడంతో ఇరు కుటుంబాల మధ్య గొడవ సద్దుమణగలేదు. దీంతో మంగళవారం సాయంత్రం జలందర్‌రెడ్డి తన పశువుల కొట్టంలో ఉరివేసుకొని చనిపోయినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు గుర్తించారు. మల్లేశం కుటుంబీకులు దూషించడంవల్లే తమ కుమారుడు చనిపోయాడని మృతుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహం పోస్టుమార్టం కోసం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై నీలం రవి తెలిపారు.

మతిస్థిమితం లేక బాలిక ఆత్మహత్య

కొడిమ్యాల: మండల కేంద్రానికి చెందిన కొత్తూరి మరియా(17) అనే బాలిక మతిస్థిమితం లేక మంగళవారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపిన వివరాల మేరకు.. మరియా తల్లిదండ్రులు చిన్నతనంలోనే విడిపోవడంతో తల్లి వరలక్ష్మితో కలిసి కొడిమ్యాలలోని అమ్మమ్మ రామంచ హన్మవ్వ ఇంటి వద్ద ఉంటున్నారు. ప్రస్తుతం మరియా కోరుట్ల మండలం కల్లూరులో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నది. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోవడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అమ్మమ్మ హన్మవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు లచ్చయ్య తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గంగాధర యువకుడు



పెరుక భాస్కర్

గంగాధర, న్యూస్‌టుడే: భాజయుమో ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జిల్లా స్థాయి ఖేల్ భారత కబడ్డీ పోటీల్లో గంగాధర మండలం పత్తికుంటపల్లికి చెందిన పెరుక భాస్కర్ ప్రతిభ కనబరిచాడు. దీంతో భాస్కర్‌ను తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపిక చేశారు. భాజయుమో మండలాధ్యక్షుడు పెంచాల చందు, వేముల అంజి, తదితరులు అభినందించారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

జమ్మికుంట గ్రామీణం, న్యూస్‌టుడే: హుజూరాబాద్ నుంచి జమ్మికుంట వరకు నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనుల్లో అధికారుల పర్యవేక్షణ లేక గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోపాటు పనులు నత్తనడకన చేపడుతున్నారని భాజపా జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. రహదారి నిర్మాణ పనులలో అలసత్వం, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడాన్ని నిరసిస్తూ జమ్మికుంట నగర పంచాయతీ పరిధిలోని మోత్కులగూడెం చౌరస్తా వద్ద మంగళవారం భాజపా నాయకులు ధర్నా చేశారు. దీనికి హాజరైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సుమారు రూ.50 కోట్లతో చేపడుతున్న నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులను గుత్తేదారు ఇష్టారీతిన చేపడుతున్నారని, పనుల విషయంలో అడుగడుగునా అలసత్వం కన్పిస్తుందన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టేలా పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెపుతున్న పాలకులకు అందులో జరుగుతున్న అవినీతి కన్పించడం లేదా అని ప్రశ్నించారు. రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, నత్తనడకన నిర్మాణ పనులను చేపడుతున్న గుత్తేదారు, సంబంధితశాఖ అధికారులపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు కొత్త శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాజపా నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంపత్‌రావు, రాజేందర్, రవిఠాకుర్, మల్లేష్, దేవేందర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంటలో ధర్నా చేస్తున్న భాజపా నాయకులు

9.50 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత




వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ఎలబోతారం (కరీంనగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: కరీంనగర్ మండలం ఎలబోతారం గ్రామంలో డీలరు ఇంటి నుంచి అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గ్రామస్తులు పట్టుకున్నారు. గ్రామంలోని మహిళా స్వశక్తి సంఘం తరఫున కమల అనే మహిళా చౌకధరల దుకాణం నిర్వహిస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున రేకుర్తి గ్రామం బుడిగజంగాల కాలనీకి చెందిన ఓ ఆటో డ్రైవర్ డీలరు ఇంటి నుంచి బస్తాల్లో బియ్యం ఆటోలో తరలించేందుకు సిద్ధమయ్యారు. గ్రామం మధ్యలోకి రాగానే గ్రామస్తులంతా ఆటోను అడ్డుకుని బియ్యం గురించి ఆరా తీశారు. తహసీల్దార్‌కు సమాచారం అందించారు. గంగాధర, హుజూరాబాద్ పౌరసరఫరాల శాఖ డీటీలు తఫజుల్‌హుస్సేన్, నవాజ్, సివిల్‌సప్లై ఇన్‌స్పెక్టరు అన్వరుల్లాఖాన్, ఆర్.ఐ నర్సయ్య, వీఆర్వో కర్ణాకర్‌లు బియ్యం అక్రమంగా తరలించడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆటోలో ఉన్న 9.50 క్వింటాళ్ల బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని 6ఏ కేసు నమోదు చేసి డీలరును సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని వల్లంపహాడ్ డీలరుకు అప్పగించారు. ఆటోను కరీంనగర్ గ్రామీణ ఠాణాలో ఉంచారు.



అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్‌బియ్యం



కొలను కాదు... భవనం

కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో 20గదుల ధర్మశాల భవనం మొదటి అంతస్తు స్లాబ్‌పైన వర్షపు నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. తరచూ ట్యాంకు నిండిన తర్వాత స్లాబ్‌పై నీరు నిలిచి వృథాగా పోతుంది. సోమవారం రాత్రి కురిసిన వర్షంతో స్లాబ్‌పై భారీగా నీరు నిలిచింది. ఈ నీటిలో కోతులు ఆడుతూ కనిపించాయి. ఈ విధంగా నీరు నిలిస్తే స్లాబ్ చెడిపోయే ప్రమాదమున్నా అధికారులు నిర్లక్ష్యం చేయడం పట్ల భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. - మల్యాల, న్యూస్‌టుడే

ట్రాక్టర్ షోరూం నిర్వాహకులకు జిల్లా ఫోరం వడ్డన

కరీంనగర్ న్యాయవార్తలు, న్యూస్‌టుడే: వినియోగదారునికి ఇబ్బందులు కలిగించినందుకు నష్ట పరిహారం చెల్లించాలని ట్రాక్టర్ షోరూం నిర్వాహకులకు జిల్లా ఫోరం అధ్యక్షురాలు కె.స్వరూపరాణి సభ్యుడు ప్రవీణ్ కుమార్ తీర్పు చెప్పారు. ఫిర్యాదుదారు కథనం మేరకు.. జగిత్యాల మండలం అప్పన్నపేటకు చెందిన బాలె నర్సయ్య తన పాత ట్రాక్టర్‌ను ఇచ్చి జగిత్యాలలో సూర్య మోటార్స్ షోరూం నుంచి కొత్త ట్రాక్టర్‌ను కొనుగోలు చేశాడు. ఇందుకు షోరూంకు చెందిన మహేంద్ర ఫైనాన్స్ నర్సయ్యకు రూ.3 లక్షలు అప్పుగా ఇచ్చింది. కొంత కాలం తరువాత నర్సయ్య డబ్బులు బాకీ ఉన్నాడని షోరూం బాధ్యులు ట్రాక్టర్‌ను తీసుకెళ్లారు. అయితే తాను ఎలాంటి బాకీ లేదని నర్సయ్య న్యాయవాది మెట్ట మహేందర్ ద్వారా జిల్లా ఫోరంను ఆశ్రయించాడు. ముందే జిల్లా ఫోరం ఉత్తర్వులు జారీ చేయగా ట్రాక్టర్‌ను నర్సయ్యకు అప్పగించారు. ఇరు వర్గాల వాదనలు విన్న జిల్లా ఫోరం రూ.25 వేలు నష్ట పరిహారం, రూ.వెయ్యి ఖర్చుల కింద నెలలోగా నర్సయ్యకు మోటార్స్ షోరూం నిర్వాహకులు చెల్లించాలని తీర్పు చెప్పింది.

మత్స్యకారుల అభివృద్ధికి ఉచితంగా చేప పిల్లలు

జగిత్యాల, న్యూస్‌టుడే: మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకే ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. మంగళవారం చేప పిల్లల పంపిణీ ఆధునిక పద్ధతిలో చేపలు, రొయ్యల పెంపకంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం 170 చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలు వదలగా ఈ సంవత్సరం 449 చెరువులను గుర్తించి 92 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రతి చెరువుకు 10 మంది సభ్యులతో కమిటీ వేసి చెరువులు నిండిన వెంటనే అందరి సమక్షంలో పిల్లల నాణ్యత, సంఖ్యను పరిశీలించిన మీదటనే వదిలే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో చేపల మార్కెట్లు ఎక్కడ అవసరమైతే అక్కడ స్థలాలను గుర్తించి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సదస్సులో ఆర్డీవో డాక్టర్ నరేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్, సహకార సంఘ డైరెక్టర్లు గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ధర్నా

చెరువులు, కుంటల్లో చేపలు పట్టే హక్కులు మత్స్య పారిశ్రామిక సంఘానికే ఇవ్వాలని కోరుతూ జగిత్యాల-కరీంనగర్ రహదారిపై గంగపుత్రులు రాస్తారోకో నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న చెరువులను వేలం వేయడం నిలిపివేయాలని రిజర్వాయర్‌లో చేపలు పట్టే విషయమై లైసెన్స్ విధానం రద్దు చేయాలని ఆందోళనకు దిగారు. ఆర్డీవో డాక్టర్ నరేందర్, డీఎస్పీ కరుణాకర్, సీఐ ప్రకాశ్ వారికి నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేశారు. గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నాచుపల్లి రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు అరుముల్ల పవన్, అంజయ్య, ధర్మయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శరత్



జగిత్యాల-కరీంనగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న గంగపుత్రులు

ముగిసిన నవోదయ క్రీడోత్సవం

వర్గల్, న్యూస్‌టుడే: సిద్దిపేట జిల్లా వర్గల్ నవోదయలో రెండు రోజులుగా ఉత్సాహంగా, ఉల్లాసభరితంగా జరిగిన క్రీడోత్సవం మంగళవారం సాయంత్రం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 9 నవోదయ విద్యాలయాలకు చెందిన 330 మంది విద్యార్థులు హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాట్మింటన్‌లో పాల్గొన్నారు. ఆటల వారీగా అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన 180 మందిని అండర్ 14, 17, 19 బాలబాలికల జట్లుగా ఎంపిక చేశారు. 33 మంది బాలురు, 21 మంది బాలికలు వివిధ విభాగాలలో క్లస్టర్ జట్లకు ఎంపికై వర్గల్‌ను మొదటి స్థానంలో నిలిపారు. కరీంనగర్ నవోదయ నుంచి 27 మంది ఎంపికై రెండో స్థానంలో నిలిచారు. వీరంతా ఈనెల 24న రీజియన్ పోటీలు జరిగే ప్రాంతాలకు బయలుదేరి వెళతారు.

బైక్‌ల దొంగతనం కేసులో ముగ్గురికి జైలు

హుజూరాబాద్ పట్టణం: కమలాపూర్ మండలం కమలాపూర్, గూడూరు గ్రామాలలో ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికీ నెల రోజుల పాటు జైలు శిక్ష, రూ.500ల చొప్పున జరిమానా విధిస్తూ మున్సిఫ్ మేజిస్ట్రేట్ జి.రాధిక మంగళవారం తీర్పు చెప్పారు. నిందితులు పి.రవివర్మ(21), ఎం.డి.ముజాహిద్(20), పృథ్వీ(20) ముగురు భూపాల్‌పల్లి- ఆచార్య జయశంకర్ జిల్లా ములుగుకు చెందినవారని తెలిపారు. కాగా అప్పట్లో కమలాపూర్ ఎస్ఐ గణేశ్ ఛార్జిషీట్ దాఖలు చేయగా పీపీ లక్ష్మీనారాయణ కేసును వాదించారు.

మేడిగడ్డ.. తెలంగాణ ప్రజల జీవధార

కాళేశ్వరం ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలి ✤ ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

భగత్‌నగర్, న్యూస్‌టుడే: మేడిగడ్డ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల జీవధార.. బీడు భూములు సస్యశ్యామలం కావాలంటే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని మంగళవారం కరీంనగర్‌లోని రాజశ్రీగార్డెన్‌లో జరిగిన తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధ్వర్యంలో నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రతిపాదిత కాళేశ్వరం ప్రాజెక్టు (ప్యాకేజీ నెం. 8) పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో వక్తలు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అధ్యక్షత వహించగా కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీరు రవిదాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, బొడిగ శోభ, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నీటి సంఘాలు, కుల సంఘాల అధ్యక్షులు పాల్గొని ప్రాజెక్టుకు పర్యావరణ అధికారులు అనుమతులు ఇవ్వాలని కోరారు. 7 జిల్లాలో 18 లక్షల ఎకరాలకు నీరందించే ప్రాజెక్టును చేపట్టాల్సిందేనన్నారు. ఎస్‌ఆర్‌ఎస్‌పీ ప్రాజెక్టు నుంచి గత 10 సంవత్సరాల నుంచి నీటి లభ్యత తగ్గిపోయిందని, దీంతో ఆయకట్టులో పూర్తిస్థాయిలో నీరందని పరిస్థితి ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా చెరువులు, నీటి కుంటలు నింపే అవకాశం ఉంటుందని, దీంతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో ఆయకట్టు స్థిరీకరణతో రైతులు లాభపడతారని, పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటే కులవృత్తి దారులకు ఆదాయం పెరుగుతుందన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

మొదట పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ ప్రతినిధి ప్రతిపాదిత కాళేశ్వరం ప్రాజెక్టు కార్యనిర్వాహక సారాంశాన్ని చదివి వినిపించారు. కాళేశ్వరం లింక్-2 నుంచి ప్యాకేజీ 7కు భూసేకరణ 623.16 ఎకరాలు చేపట్టాల్సి ఉంటుందని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణంతో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని, చెరువులు నింపవచ్చని, భూగర్భ జలాలు పెరుగుతాయని, ప్రతి ఒక్కరికీ మిషన్ భగీరథ కింద తాగు నీరు సరఫరా చేయవచ్చని వివరించారు. పరిశ్రమలకు నీటి అవసరాలు తీర్చవచ్చన్నారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఎక్కువగా ఉండటంతోనే పునరాకృతిలో భాగంగా తమ్మిడిహడ్డి నుంచి మార్చాల్సి వచ్చిందన్నారు. మేడిగడ్డ వద్ద 180 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని, నిత్యం 2 టీఎంసీల చొప్పున నీటిని ఎత్తి అన్నారం బ్యారేజీ, సుందిళ్ల బ్యారేజీల ద్వారా ఎల్లంపల్లికి అక్కడి నుంచి మధ్యమానేరుకు తరలిస్తామన్నారు. గోదావరి నదిలో 120 కిమీ 360 రోజుల పాటు నీటి నిల్వ ఉంటుందన్నారు. దీంతో అనేక లాభాలు ఉంటాయన్నారు. గతంలో వర్షాకాలంలో తప్ప ఇతర సమయంలో గోదావరిలో ఇసుక మాత్రమే ఉండేదని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో 37 లక్షల ఎకరాల భూమికి ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అనంతరం పలువురు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటూ తమ అభిప్రాయాలు వినిపించారు.



చేతులు ఎత్తి సంఘీభావం తెలుపుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్, తుల ఉమ, ఎమ్మెల్యేలు గంగుల, రసమయి, శోభ, ఎమ్మెల్సీ నారదాసు

పర్యావరణానికి నష్టం ఉండదు

– విశ్రాంత సీఈ కొత్త కృష్ణమూర్తి



కాళేశ్వరం ప్రాజెక్టు కట్టటంతో పర్యావరణానికి ఎలాంటి నష్టం ఉండదు. ఎంతో మేలు జరుగుతుంది. నీటి ఎద్దడి ఉంటే భూ, జల చరప్రాణులు వలసపోతయి. దీంతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉంటుంది. ప్రాజెక్టుల నిర్మాణంతో నీటి లభ్యత ఉండటంతో జీవుల మనుగడకు అవకాశం ఉంటుంది. పర్యావరణంపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాల్సిన అవసరమే లేదు. ప్రాజెక్టులు చేపట్టాల్సిందే.

బోరు నీటి కన్నా.. నది నీటితో అధిక దిగుబడి

– గంగుల కమలాకర్, కరీంనగర్ ఎమ్మెల్యే



ప్రాజెక్టులు కడితే ఎవరూ వ్యతిరేకించరు.. అడ్డుచెప్పరు. తెలంగాణ వరప్రదాయని, జీవధార ఎస్సారెస్పీ పైన మహారాష్ట్ర ప్రభుత్వం వందల ప్రాజెక్టులు కట్టడంతో నుంచి నీటి లభ్యత తగ్గిపోయింది. మధ్య, దిగువ మానేరు జలాశయాల్లోకి చుక్క నీరు రాని పరిస్థితి నెలకొంది. 10 ఎకరాలలో పంట వేస్తే 5 ఎకరాలు మాత్రమే కాపుకు వచ్చేది. కరెంటు, నీరు లేక తెలంగాణ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల పరమైయ్యాయి. ముంబయి, దుబాయిలకు వలస పోయారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీష్‌రావులు చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు భూములకు సైతం నీరివ్వవచ్చు. బోరు నీటితే పండించే పంటలో దిగుబడి తక్కువ. నది నీటితో ఎ పండిస్తే దిగుబడి ఎక్కువగా వస్తుంది. తద్వారా రైతుకు వ్యవసాయం గిట్టుబాటు అవుతుంది. మేడిగడ్డ నీటితో పంటల దిగుబడి పెరిగి రైతులు సంతోషంగా ఉంటారు.

ఎస్సారెస్పీ నీరొస్తేనే పంట

– గాండ్ల అంజయ్య, నీటి సంఘం డైరక్టర్, చేగుర్తి, కరీంనగర్



ఎస్సారెస్పీ నుంచి నీటిని సరఫరా చేస్తేనే పంట వేసుకునే పరిస్థితి ఉంది. గత సంవత్సరం ప్రాజెక్టు నుంచి సాగు నీరు రావటంతో పంటలు పండించుకున్నాం. నా భూమిలో రెండు బోర్లు వేసుకున్నా ప్రయోజనం లేకుండాపోయింది. ఎస్‌ఆర్‌ఎస్పీ నుంచి సాగు నీరు వస్తేనే బోరులో పుష్కలంగా నీరు ఉంటుంది. లేదంటే బోరులో నీటి ఊట ఉండటం లేదు. డీ-94 కాలువకు చివరి భూములకు నీరందటం లేదు.. పుష్కలంగా నీరు ఉంటే చివరి భూముల వరకు నీటిని సరఫరా వస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి.

రైతులకు ప్రయోజనం

–మంద రాజమల్లు , గోపాల్‌పూర్, కరీంనగర్



ప్రాజెక్టు నిర్మాణంతో ఆయకట్టు స్థిరీకరణ ఏర్పడి రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఎస్సారెస్పీ పైనా మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మించటంతో గతంలో మాదిరిగా నీరు వచ్చే అవకాశం లేకుండా పోయింది. దీనిపైనే ఆధారపడిన రైతులకు రెండు పంటలు పండించలేని పరిస్థితి. ఈ సమస్యను అధిగమించాలంటే నీరు పుష్కలంగా లభించే ప్రాంతం నుంచి నీటిని ఎత్తిపోయాలి. దీని కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి.

వలసలు తగ్గుతాయి

– తుల ఉమ, జడ్పీ ఛైర్‌పర్సన్



కాళేశ్వరం పునరాకృతి ద్వారా తెలంగాణ ప్రజలకు, తెలంగాణ ప్రాంతానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టు రూపొందిస్తున్నారు. ముంబాయి, దుబాయిలకు వలసలు తగ్గిపోతాయి. కుల వృత్తిదారులకు ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. గౌడ, బెస్త, ముదిరాజులకు ఉపయోగం ఉంటుంది. అన్ని వర్గాల వారికి నీరు అవసరం.. చెరువులు కుంటలు నింపే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టు ఎంత తొందరగా నిర్మాణం చేస్తే అంత మేలు.

పనులు ప్రారంభించాక ప్రజాభిప్రాయం తగదు

– వర్ణ వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ప్రారంభించాక ప్రజాభిప్రాయాలు కోరడం పద్ధతి కాదు. వాతావరణ కాలుష్యం, పునరావాసం, తదితర ఒక్కో అంశంపై చర్చించాల్సి ఉంటుంది. భూనిర్వాసితులకు ధర నిర్ణయించకుండానే పనులు ప్రారంభించటం ఇబ్బందులకు కారణమవుతోంది. ప్రాజెక్టు కట్టే ప్రాంతాల్లో కరపత్రాలు, చాటింపులు, చేపట్టి ఆ ప్రాంతంలోనే అభిప్రాయ సేకరణ చేసి వారి నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి. హడావుడిగా ఒక్కరోజు ముందు ప్రకటన చేసి పనికానిస్తున్నారు.

15 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ

– ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు



ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు పునరాకృతి ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేపడుతున్నారు. ఇది తెలంగాణ ప్రజలకు జీవధారలాంటిది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 15 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, నిజాం సాగర్ ఆయకట్టు 7 జిల్లాలో 18లక్షల ఎకరాలకు నీరందించేలా ప్రాజెక్టు రూపొందిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేసి పూర్తిచేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వెంటనే పర్యావరణ, అనుమతులు ఇచ్చి, ప్రాజెక్టును పూర్తిచేసి జిల్లా ప్రజలకు న్యాయం చేయాలి.

ప్రాజెక్టు తెలంగాణ ప్రజల స్వప్నం

– మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల స్వప్నం. పంట వేసినపుడు కలుపుమొక్కలు, బియ్యంలో మెరుగు గింజలు ఉన్నట్లు కొందరు ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నారు. వారి అభిప్రాయాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోవద్దు. పశు పక్ష్యాదులకు నీరు అవసరమని, ఈ నీరు లేకుంటే అవి వలసపోతాయి. పర్యావరణం పరిరక్షించాలంటే నీరు ఉండాల్సిందే, దీనికోసం ప్రాజెక్టులు నిర్మించాల్సిందే.

బతుకులు బాగుపడుతాయి

– చొప్పదండి ఎమ్మెల్యే బొడిగ శోభ



కాళేశ్వరం ప్రాజెక్టుతోనే బతుకులు బాగుపడుతాయని ప్రజలందరు ముక్తకంఠంతో నినదించాలి. చొప్పదండి నియోజకవర్గంలోని 6 మండలాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద ట్రయల్ రన్‌కింద నీటిని పంపింగ్ చేస్తేనే 70 చెరువులు నిండాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే సమృద్ధిగా నీరు ఉంటుంది. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు, రహదారులపైకి వచ్చి ఆందోళన చేసే సంఘటనలు కనబడవు. ప్రాజెక్టులకు ఎవరు అడ్డుపడ్డా ఉద్యోగులు సహకరించి పూర్తిచేయాలి.

నిరంతర ఇసుక తరలింపుతో నష్టం

– శశిభూషన్ కాచే, కాంగ్రెస్ నాయకుడు



కాళేశ్వరం పేజ్-8 కోసం నిరంతరం ఇసుకను తరలించటంతో గోదావరి నది సమీపంలోని రైతులు నష్టపోతున్నారు. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటితే ఇసుక తరలింపుతో మరింత ముప్పు పొంచి ఉంది. గోదావరి, ప్రాణహితల నదులలో నీటిని మాత్రమే పరిగణలోకి తీసుకున్నారు. ఉపనదులైన మానేరు, బొగ్గులవాగు, పెద్దవాగు ప్రవాహాన్ని పట్టించుకోలేదు. ఇవి పొంగిపొర్లినపుడు ప్రాజెక్టు ముంపు పెరిగే అవకాశం ఉంది. దీన్ని పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టు నిర్మించాలి.

భయం గుప్పిట్లో ఉన్నారు

– రఘువీర్, దామెరకుంట, మహదేవపూర్



అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల నిర్మాణంతో సమీప ప్రాంతాల ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులు నిర్మించే ప్రాంతంలో మూడు పంటలు పండిస్తున్నారు. పర్యావరణ నష్టాన్ని లెక్కలోకి తీసుకోవాలి. 1986లో కురిసిన వర్షాలకు ఆయా గ్రామాలవారు నిర్వాసితులుగా మారారు. లోతట్టు ప్రాంతం కావటంతో కొద్ది పాటి నీటికే గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రస్తుతం అధికారులు హెచ్చరించి తరలిస్తున్నారు. ప్రాజెక్టు కడితే నీటి నిల్వతో మరింత ముప్పు పెరిగే అవకాశం ఉంది. రిజర్వు ఫారెస్టు ముంపునకు గురవుతుంది. నష్టాలు లేకుండా చూడాలి.

ఎస్సారెస్పీకి తగ్గి పెరిగిన వరద ఉద్ధృతి

46 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ✤ 23 టీఎంసీలు దాటిన నీటినిల్వ

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: శ్రీరామ్‌సాగర్ జలాశయానికి వరదనీటిరాక హెచ్చుతగ్గులుగా కొనసాగుతోంది. సోమవారం రాత్రి 11 గంటలకు 89 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా మంగళవారం ఉదయం 6 గంటలకు 1.08 లక్షలకు పెరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు 30 వేలకు తగ్గగా 3 గంటలకు మళ్లీ 68 వేలకు పెరిగింది. సాయంత్రం 6 గంటలకు వరదకాస్తా తగ్గి 46,786 క్యూసెక్కుల చొప్పున వరదనీరు ఎస్సారెస్పీలోకి వచ్చిచేరుతోంది. నిజామాబాద్ జిల్లాలోని నల్లవాగు ప్రాజెక్టు, మంజీర నుంచి నీటిరాక తగ్గగా ప్రస్తుతం మహారాష్ట్రలోని గోదావరి నుంచి వరదనీరు వచ్చిచేరుతోంది. ప్రస్తుతం విష్ణుపురి ప్రాజెక్టు నుంచి వదిలిననీరు ఎస్సారెస్పీలోకి వచ్చిచేరుతుండగా ఈనీరు బుధవారం వరకు రానుంది. ఐతే, సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు కూడా మహారాష్ట్రలోని విదర్భలో వర్షంకురిసిందన్న సమాచారం మేరకు మరింతగా నీరు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 1091 అడుగులుకాగా సాయంత్రం 6 గంటలకు 1067.10 అడుగులకు నీటిమట్టం పెరిగింది. ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం 90.313 టీఎంసీలుండగా నీటినిల్వ 23.770 టీఎంసీలకు చేరింది. మొత్తానికి రెండు రోజుల్లోనే 14 టీఎంసీలకుపైబడి వరదనీరు ఎస్సారెస్పీలోకి వచ్చిచేరడం, ఇన్‌ఫ్లో కొనసాగుతుండటం జిల్లా ప్రజలను సంతోషానికి గురిచేస్తోంది.

సీపీఎస్ రద్దుపై పోరాడుదాం

పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యత్‌కు విఘాతం కలిగిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) పై పోరాడుదామని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయల సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సీపీఎస్ విద్రోహ దినంగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా సంబంధిత గోడపత్రికలను ఆవిష్కంచారు. డీటీఎఫ్ జోన్ అధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు సదయ్య, కలీం అహ్మద్, సీతారాములు, కిషన్‌రెడ్డి, సురేశ్, హుసేన్ పాల్గొన్నారు.

పదో తరగతి

సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. 8°4' – 37°6' ఉత్తర అక్షాంశాలు, 68°7' – 97°25' తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.

ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?


జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.

ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.

జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- వ్యవధి: ఏడాది.
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్ల వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేది: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
- అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు
- చివరి తేది: **2 సెప్టెంబరు**
- వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 32.
- రిజిస్ట్రార్ - 1.
- సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- జూనియర్ ఇంజినీర్ - 3.
- స్టాఫ్ నర్స్ - 4
- జూనియర్ టెక్నీషియన్ - 12.
- జూనియర్ అసిస్టెంట్ - 10.
- దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..

www.eenadupratibha.net

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
- ★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: 15 సెప్టెంబరు
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: 4 సెప్టెంబరు

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 15116
- జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- పట్వారీ - 140
- లీగల్ అసిస్టెంట్ - 13
- స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ప్రైమరీ టీచర్ - 4366
- స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- డ్రాయింగ్ టీచర్ - 295
- డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- మ్యూజిక్ టీచర్ - 46
- దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.
- చివరి తేది: **15 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: 12 సెప్టెంబరు
- చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005
- వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 16
- టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేది: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 36
- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- చివరి తేది: **6 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి). అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి. లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.
- అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**
- **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- చివరి తేది: **4 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- సీట్ల సంఖ్య: 23.
- అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- పరీక్ష తేది: 18 సెప్టెంబరు
- చివరి తేది: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

హాయ్! బుజ్జీ!!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!

టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం

టీచర్: రాముూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు □□
2. Beatలో తిను □□□
3. Teamలో తేనీరు □□□
4. Stageలో వయసు □□□
5. Priceలో మంచు □□□
6. Partలో కళ □□□
7. Phoneలో ఒకటి □□□
8. Earthలో చెవి □□□

- ఎస్. మణెమ్మ, కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Xantus, Xerus, Xray, Xiphias, X ray fish **చిలిపి ప్రశ్న:** పదీ అందులోనే ఉంటాయి! **ప్రశ్నలోనే సమాధానం:** 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ముగిసిన క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు

చొప్పదండి,న్యూస్‌టుడే: చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న తెలంగాణ నవోదయ విద్యాలయాల క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు మంగళవారంతో ముగిశాయని వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. నవోదయ విద్యాలయంలో అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, యోగా, చెస్ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలకు తొమ్మిది నవోదయ విద్యాలయాల నుంచి 250మంది క్రీడాకారులు హాజరయ్యారని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన 119 క్రీడాకారులను ఈ నెల 26, 27, 28 తేదీల్లో గుంటూరు, నిజామాబాద్, హావేరి(కర్ణాటక) నవోదయ విద్యాలయాల్లో జరిగే ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. గుంటూరులో జరగనున్న ప్రాంతీయ స్థాయి కబడ్డీ పోటీలకు బాలికల విభాగం నుంచి 27మంది, బాలురు 27మంది, నిజామాబాద్ నవోదయలో జరిగే ఖోఖో పోటీలకు 33మంది బాలికలు, 33 బాలురను ఎంపిక చేశామన్నారు. హావేరి(కర్ణాటక)లో జరిగే యోగా, చెస్ క్రీడలకు 24మంది బాలికలు, 24మంది బాలురను ఎంపిక చేశామని వైస్ ప్రిన్సిపల్ తెలిపారు. అండర్-14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు వేరువేరుగా జరుగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులను నవోదయ విద్యాలయ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర నవోదయ విద్యాలయాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఖోఖో ఆడుతున్న బాలికల జట్టు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమా ఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్ పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee తెలుగు: **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO: ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

అధిక వర్షాలు - పైర్లలో జాగ్రత్తలు

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పంటల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఖమ్మం ఏరువాక సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

పత్తి పంటలో... : ★ సాధ్యమైనంత వరకు చేలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీటిని మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకొని తీసివేయాలి.

★ వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించుకోటానికి అంతర సేద్యం చేయాలి. ★ అంతర సేద్యం చాలా రోజుల వరకు వీలుకాకపోతే కలుపు సమస్య ఎక్కువగా ఉంటే విత్తిన 45-60 రోజుల పైరులో ఎకరాకు 400 మి.లీ. క్విజలోపాప్ ఇథైల్ + పైరిథయోబాక్ సోడియం 250 మి.లీ. కలిపి పిచికారీ చేసి కలుపును నివారించుకోవాలి.



★ వర్షాలు తగ్గిన వెంటనే బురద పదునులో ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. విత్తేటప్పుడు భాస్వరం వేయని రైతులు ఎకరానికి 50 కిలోల డీఏపీని విత్తిన 20-25 రోజుల సమయంలో వేసుకోవాలి. ★ అధిక వర్షాలకు వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి, మొక్క మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో...: ★ మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేయటం ద్వారా తేమను తగ్గించుకోవాలి. ★ చేలో నిల్వ వర్షపు నీటిని కాల్వలు బోదెల ద్వారా ఎప్పటికప్పుడు తీసివేయాలి. ★ తేమ ఎక్కువగా ఉన్న మొక్కజొన్న పొలంలో ఎకరాకు 25 కిలోల యూరియా + 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కల మొదళ్ల దగ్గర వేసుకుంటే కొంతవరకు తేమ ఒత్తిడిని తట్టుకుంటుంది. ★ మొక్కజొన్నలో అంతరకృషి ఆలస్యమైతే, కలుపు నివారణకు టిమ్‌బొట్రియాన్(లాడిన్) కలుపు మందును ఎకరాకు 115 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

అపరాలు, మిరపలో...: ★ పెసర, మినుము పైర్లలో పేనుబంక, లద్దెపురుగు ఆశించే అవకాశం ఉన్నందున, ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ★ 20-25 రోజుల దశలో ఉన్న పెసర, మినుము పైర్లలో కలుపు అధికంగా ఉంటే.. అంతరసేద్యం వీలుకానప్పుడు ఇమజిథాపిర్ అనే కలుపు మందును 200 లీటర్ల నీటిలో 200 మి.లీ. కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చెయ్యాలి. ★ వర్షాలకు అపరాల పంటలకు ఆకుమచ్చ తెగులు ఆశించే ప్రమాదం ఉంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. ★ మిరప నారుమళ్లలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

★ అధిక వర్షాలకు మిరప నారుకు నారుకుళ్లు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2, 3 సార్లు నారుమళ్లను తడపాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. చౌడు, క్షార నేలల్లో తప్ప అన్ని నేలల్లో సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు కూడా అనుకూలమే.

✦ 60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి.

✦ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

✦ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రా. నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.



కండ్లపల్లిలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు



ప్రతిమ రూపకల్పనలో బాలికలు



తయారు చేసిన వినాయకులతో విద్యార్థులు



సిద్ధమైన మట్టి వినాయకులు

చిట్టి చేతులు.. మట్టి ప్రతిమలు

☛ పాఠశాలల్లో నాలుగేళ్లుగా వినాయక విగ్రహాల తయారీ

☛ ప్రతి ఏటా అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

సారంగాపూర్, న్యూస్‌టుడే: రసాయన మిశ్రమాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థి దశ నుంచే మార్పు తీసుకురావాలని గత నాలుగేళ్లుగా పాఠశాలలో మట్టి ప్రతిమలు తయారు చేయిస్తూ, అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. బీర్‌పూర్ మండలం లోని కండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో బొమ్మల తయారీపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి మట్టి వినాయకులను తయారు చేయిస్తున్నారు. సారంగాపూర్ మండలంలోని రంగపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల తయారు చేసిన విగ్రహాలను గ్రామంలోని యువజన సంఘాల సభ్యులకు అందించారు. మట్టి వినాయకుల వినియోగం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

నాలుగేళ్లుగా విగ్రహాల తయారీపై దృష్టి

పాఠశాల విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. నాలుగేళ్లుగా బోధనలో భాగంగా ప్రాజెక్టు వర్క్ కింద వినాయక విగ్రహాల తయారీ అంశాన్ని చేర్చారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు బంక మట్టితో ప్రయోగంగా విగ్రహాలు తయారు చేయడం నేర్చుకున్నారు. చిన్న వినాయకులతోపాటు వివిధ రకాలుగా తయారు చేస్తూ ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం పాఠశాలలో దాదాపు 50 మందికి పైగా విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేస్తున్నారు. తయారు చేయడమే కాకుండా పాఠశాలలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

గ్రామస్థులకు పంపిణీ

రూ. వేలు వ్యయం చేసి వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి డబ్బులు వృథా చేయడమే కాకుండా పర్యావరణం, నీరు కలుషితమవుతందంటూ గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు. మట్టి వినాయకులనే వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని వివరిస్తున్నారు. గ్రామంలో అవసరమైన వారికి మట్టి వినాయకులను తయారు చేసి అందిస్తామంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

రంగపేట విద్యార్థులు...

రంగపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి వినియోగించుకోవాలంటూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి గ్రామంలోని యువజన సంఘాలకు అందించారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలు నీలిమ పర్యవేక్షణలో విద్యార్థులు తయారు చేసిన 25 మట్టి వినాయక విగ్రహాలను యువజన సంఘాల సభ్యులకు అందించారు. వీరిని ఉపాధ్యాయులు ప్రోత్సహించి తయారు చేసేలా చూశారు. మట్టి వినాయకులను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు యువజన సంఘాలను కోరారు. ఇందుకు యువకులు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, మట్టి ప్రతిమలను వాడేలా మావంతుగా అవగాహన కల్పిస్తామన్నారు.

విగ్రహాలు తయారు చేయడం సులభం

-కుంద రాకేష్, కండ్లపల్లి, నాలుగో తరగతి



మట్టితో వినాయకుడిని తయారు చేయడం సులభంగా ఉంటుంది. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను వినియోగించడం వల్ల ప్రకృతి దెబ్బతింటుందని ఉపాధ్యాయులు బోధించడంతో మట్టి వినాయకులను తయారు చేయడం నేర్చుకున్నాం. ప్రస్తుతం తయారు చేసిన విగ్రహాలను పాఠశాలలో ప్రతిష్ఠించి పూజలు చేయడమే కాకుండా గ్రామంలో అందించేలా చూస్తున్నాం.

ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి

నీలిమ, ఉపాధ్యాయురాలు, రంగపేట



రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలతో కలిగే దుష్ప్రభావంపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు మావంతుగా కృషి చేసేందుకు మట్టి వినాయకులను తయారు చేయిస్తున్నాం. సమాజంలో మార్పు వచ్చినప్పుడే ఏదైనా సాధ్యమవుతుంది. దీని దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయకులను తయారు చేయించి యువజన సంఘాలకు అందిస్తున్నాం. ప్రతి ఒక్కరు మట్టి ప్రతిమలు వినియోగించేలా యువజన సంఘాలు, గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

జల కాలుష్యాన్ని నివారించవచ్చు

- భూక్య అశోక్,ఉపాధ్యాయుడు, కండ్లపల్లి



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి ముప్పు కలుగుతోంది. తమవంతుగా విద్యార్థులకు రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను వినియోగించడం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించాం. మట్టి వినాయకుల తయారీపై ప్రాజెక్టు వర్క్ ఇచ్చి తయారు చేసేలా ప్రోత్సహించాం. ప్రస్తుతం పాఠశాలలో గత నాలుగేళ్ల విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేయడమే కాకుండా ప్రతి ఏటా మట్టి గణపతికి పూజలు చేస్తున్నారు.

మట్టి నీటిలో కలిసిపోతుంది

- మనీష, ఎనిమిదో తరగతి

రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నీటిని కలుషితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని నష్ట పరుస్తున్నాయి. దీని దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మట్టి గణపతిని వాడాలని సూచించారు. అంతేకాకుండా ప్రాజెక్టు వర్క్ కింద విగ్రహాలు తయారు చేయాలని సూచించడంతో వాటిని తయారు చేయడం నేర్చుకుని, గ్రామస్థులకు అందించేలా చూస్తున్నాం. మా తరగతిలోని విద్యార్థులందరం మట్టి వినాయకుడి తయారు చేసేలా నేర్చుకుని, వాటిని వినియోగించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

స్వచ్ఛ భారత్ కోసం సలహాలివ్వండి

జగిత్యాల, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ కార్యక్రమం అమలు కోసం ప్రజలు సలహాలివ్వవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరుగుదొడ్ల వినియోగం, ఉపయోగం, పరిశుభ్రత కోసం ప్రజల్లో మార్పు తదితర అంశాలపై సూచనలు ఇవ్వవచ్చని అత్యుత్తమ మూడు సూచనలను ఎంపిక చేసి మొదటి బహుమతి రూ.3లక్షలు, ద్వితీయ బహుమతి రూ.1.50 లక్షలు, తృతీయ బహుమతి రూ. 50 వేలు ఇస్తారని ఈనెల 31 లోగా ఇన్నోవేట్.మైగవ్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

జిల్లా ఎస్పీ అనంతశర్మ

రాయికల్, న్యూస్‌టుడే: హరితహారం పథకం ద్వారా గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను గ్రామస్థులు సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అనంతశర్మ అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని రామాజిపేట గ్రామంలో పోలీసులు- గ్రామస్థుల ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా రామాజిపేట-బోర్నపల్లి రహదారి వెంట మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలే కీలక ఆధారమని మనం మొక్కలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయన్నారు. గ్రామంలో 3000 మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. త్వరలోనే విద్యార్థులకు హరితహారంపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో నృత్య పోటీలు నిర్వహిస్తామన్నారు. రాయికల్‌కు చెందిన విశ్వశాంతి ఉన్నత పాఠశాల, క్రిష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు మొక్కల రక్షణకు చేసిన నృత్యాలు, కళాకారుల పాటలు అందరిని అలరించాయి. అనంతరం విద్యార్థులకు ఎస్పీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పడాల పూర్ణిమ, సర్పంచి వాసరి రవి, ఎంపీటీసీ సభ్యుడు బెజ్జంకి మోహన్, ఎంపీడీవో బాలె శివాజీ, ఎంఈవో శ్యాంసుందరచారి, జగిత్యాల గ్రామీణ సిఐ శ్రీనివాస్ చౌదరి, ఎస్ఐ శివకృష్ణ, ఉప సర్పంచి లింగారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్థులు, యువజన సంఘాల నాయకులు తదితరులున్నారు.